ఈనాడు ప్రకాశం
గురువారం 31 ఆగస్టు 2017 16 పేజీలు


ఒంగోలుకు కొత్త బృహత్ ప్రణాళిక

◆ విలీన గ్రామాలతో కలిపి రూపకల్పన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే : ఒంగోలు నగరానికి కొత్త బృహత్ ప్రణాళిక (మాస్టర్‌ప్లాన్) సిద్ధమవుతోంది. ఈ బాధ్యతను పురపాలక శాఖ ఆర్‌వీ అసోసియేట్స్ అనే ఏజెన్సీకి అప్పగించింది. ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం ఒంగోలు వచ్చి కమిషనర్ వెంకటకృష్ణ, అనుబంధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. రహదారులు, భవనాలు, విద్యుత్తు, గృహనిర్మాణ శాఖల అధికారుల సమక్షంలో వారు తయారు చేసిన మాస్టర్‌ప్లాన్ ప్రతిపాదనలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఒంగోలు మున్సిపాలిటీగా ఉన్నప్పుడు 1978లో మాస్టర్ ప్లాన్ తయారు చేసి ఇప్పటి వరకు దాన్నే కొన్ని మార్పులు చేర్పులతో అమలు చేస్తున్నారు. మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా మారాక పాత పట్టణం (కోర్ ఏరియా) వరకు మూడేళ్ల క్రితం ఒక మాస్టర్‌ప్లాన్ తయారు చేశారు. దాని ప్రకారం పాతనగరంలో బిల్డింగ్ ప్లాన్ల మంజూరు, రోడ్ల విస్తరణ, కొత్త రోడ్ల నిర్మాణాలు మిగతా 11లో »

డీసీసీబీలో దాగుడుమూతలు

● రాజీనామాలపై అయోమయం
● నాకెందుకు? కమిషనర్‌కు పంపాలిగా...
● లేఖ చూడకుండానే తిరస్కరించిన మంత్రి



పీడీసీసీబీ ఛైర్మన్ మోహన్

ఒంగోలు

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(పీడీసీసీబీ) కేంద్రంగా రాజకీయ దాగుడుమూతలు కొనసాగుతున్నాయి. సహకార శాఖ కమిషనర్ వేధిస్తున్నారంటూ బ్యాంకు అధ్యక్షుడు ఈదర మోహన్ సహా పలువురు డైరెక్టర్లు నాలుగైదు రోజులుగా రాజీనామా అస్త్రాలు సంధిస్తున్నారు. మోహన్ తన రాజీనామా లేఖను సహకార శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డికి పంపానని చెబుతున్నారు. నిజానికి ఛైర్మన్ రాజీనామా చేయాలంటే తన లేఖను సహకార శాఖ కమిషనర్‌కే పంపించాలి. ఇదే విషయమై మోహన్‌ను వివరణ కోరగా, కమిషనర్ వల్లనే సమస్య ఉన్నప్పుడు ఆయనకు ఎందుకు పంపిస్తానని ప్రశ్నించారు. కమిషనర్ మురళి వేధింపులే తన రాజీనామాకు ప్రధాన కారణమంటూ ఛైర్మన్ మొత్తం ఎనిమిది అంశాలను తన లేఖలో ప్రస్తావించారు. కానీ ఈ విషయాన్ని స్థానికంగానే తేల్చుకోవాలని, తన వరకూ రావద్దని సహకార శాఖ మంత్రి ఆ లేఖను తిప్పి పంపినట్లు స్పష్టమవుతోంది. సహకార సంఘాల ద్వారా రుణాలు, ఎరువులు అందించే కీలక సమయంలో బ్యాంకు పరిధిలో జరుగుతున్న పరిణామాలు రైతులను, జిల్లాలోని సహకార వ్యవస్థను అయోమయంలో పడేశాయి. ఇటు జిల్లా తెలుగుదేశం నాయకులు కూడా ఎటూ చెప్పలేక, వేచి చూసే ధోరణిలో ఉన్నారు.

తనకు చేరక ముందే...


ఛైర్మన్ రాజీనామా లేఖ తనకు చేరకముందే, మంత్రి ఆదినారాయణ రెడ్డి తిరస్కరించారు. ఏదైనా ఉంటే జిల్లాలో సర్దుబాటు చేసుకోవాలని, వ్యవహారం పెద్దదైతే శాఖాపరంగా చూద్దాం, అయినా రాజీనామా చేస్తే నాకు ఎందుకు? కమిషనర్‌కు పంపించాలిగా? అని ఆయన అన్నట్లు తెలుస్తోంది. లేఖ వచ్చిన వెంటనే తిప్పి పంపించాలని మంత్రి తన సిబ్బందిని ఆదేశించారు. ఈ రాజీనామా మిగతా 11లో »


మీరే తేల్చుకోండి: మంత్రి ఆదినారాయణరెడ్డి



ఈ విషయంపై బుధవారం మంత్రి ఆదినారాయణరెడ్డి 'ఈనాడు'తో మాట్లాడుతూ 'ప్రకాశం డీసీసీ బ్యాంకు ఛైర్మన్ ఈదర మోహన్ రాజీనామా లేఖ నాకు పంపించారని తెలిసింది. నేను ఇతర పనుల్లో ఉన్న కారణంగా చూడలేదు. నాతో ఇద్దరు ఎమ్మెల్యేలు మాట్లాడగా, జిల్లాస్థాయిలో సర్దుబాటు చేసుకోవాలని చెప్పాను. అసలు ఎవరిపై ఫిర్యాదు చేశారో, అందులో విషయం ఏముందో, ఎందుకు రాజీనామా చేశారో కూడా చూడలేదు. ఇవన్నీ చిన్న విషయాలు. జిల్లా స్థాయిలోనే మాట్లాడుకుంటే మంచిది' అని వారికి సూచించాను.' అని వివరించారు.

నేతల మాటున భూ'తాలు...!





ఇతరుల పేర్లు కొట్టేసి, మరో మహిళ పేరు రాసిన దృశ్యం

▶ రెవెన్యూ రికార్డులను మార్చేస్తున్న నాయకులు
▶ విచారణల పేరిట అధికారుల కాలయాపన
▶ పశ్చిమ ప్రకాశంలో ఇదీ తీరు

ఒంగోలు

జిల్లాలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది... ఇందుకు దర్శి, మార్కాపురం, గిద్దలూరు, నాగులుప్పలపాడు ప్రాంతాల్లో జరిగిన భూ అక్రమాలే ఉదాహరణ. మరి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఉండాల్సిన రికార్డులకు కూడా రక్షణ లేకుండా పోతే, అది భూ వైపరీత్యమే. ప్రస్తుతం పశ్చిమ ప్రకాశంలోని పలు ప్రాంతాల్లో అదే జరుగుతోంది. కొందరు నాయకులే 'భూ'తాలుగా మారి రికార్డులను యథేచ్ఛగా మార్చేస్తున్నారు. అటు ప్రభుత్వ భూములతో పాటు, ఇటు బీడువారిన పట్టా భూములను దోచుకునే పన్నాగంలో ఇవన్నీ జరుగుతున్నాయి.

భూ రికార్డుల్లో కొట్టివేతలు ఉండవచ్చా...? మొదట ఉన్న పేర్లు తొలగించి, రెండో పేరు రాసేయొచ్చా...? దానికి సంబంధిత అధికారి ధ్రువీకరణ అవసరం లేదా? కీలకమైన రెవెన్యూ వ్యవస్థలో రికార్డులు ఇలా నిర్వహిస్తే భూములకు రక్షణ ఎక్కడ ఉంటుంది? తాజాగా పామూరులో జరుగుతున్న కొన్ని ఘటనలు ఈ అక్రమాలకు ఉదాహరణగా నిలుస్తున్నాయి. మండలంలోని ఓ గ్రామ సర్పంచి కుమారుడు ఆధ్వర్యంలో భారీగా భూ అక్రమాలు జరిగాయి. సంబంధిత ఆధారాలతో అధికారులకు ఫిర్యాదులు అందినా విచారణ పేరిట నెలల తరబడి కాలయాపన చేస్తున్నారు. రికార్డుల్లో పేర్లు మారాయి అన్నది స్పష్టం, అక్కడ తహసీల్దారు ధ్రువీకరణ లేదని కూడా అర్థమవుతోంది. కానీ నోటీసులకు స్పందించడం లేదని, విచారణకు హాజరు కావడం లేదంటూ చర్యలకు వెనకడుగు వేస్తున్నారు. దీని వెనుక పెద్ద ఎత్తున రాజకీయ ఒత్తిళ్లు పనిచేస్తున్నాయి. స.హ.చట్టం ద్వారా ఈ ఆధారాలు సేకరించి అధికారుల కళ్ల ముందు పెట్టినా రెండు నెలలుగా కాలయాపన చేస్తున్నారు.

తహసీల్దారు సంతకంతో నకిలీ పాసుపుస్తకం...!

ఇంటికి కోడలుగా వచ్చిన మహిళకు అనువంశికంగా భూమి సంక్రమించాలంటే అది పుట్టింటి నుంచి రావాలి. అత్తగారి తరపున వస్తే కానుకగానో లేక కొనుగోలుగానో చూపుతారు. కానీ ఓ గ్రామ సర్పంచి కోడలి పేరిట దాదాపు 5.20 ఎకరాల భూమి అనువంశికంగా వచ్చినట్లు రికార్డుల్లో చూపారు. బి. గూడూరు గ్రామంలోని వివిధ సర్వే సంఖ్యల్లో ఈ భూమి ఉంది. పెళ్లి కాకముందే, మైనర్‌గా ఉన్న సమయంలోనే ఓ మహిళ పేరిట పాసుపుస్తకం తయారు చేశారు. దీనిలో ఉన్న సంతకాలకు పొంతన లేదు. ఈ పాసు పుస్తకంలో నమోదు చేసిన ఖాతా సంఖ్యలు, పట్టాదారుడి పేర్లు కూడా కొట్టివేసి మార్పులు చేసినట్లు స్పష్టంగా ఉంది. ముందు ఉన్న పేర్లను తొలగించి ఈ మహిళ పేరును రాసుకున్నారు. నిబంధనల ప్రకారం ఇలా మార్పులు జరిగితే తహసీల్దారు సంతకం తప్పనిసరి. కానీ ఈ పాసు పుస్తకాల్లో ఇవేమీ లేవు. ఇలా ఇష్టారాజ్యంగా రెవెన్యూ రికార్డుల్లో మిగతా 11లో »

హెల్మెట్ ధరించకుంటే బండి జప్తు





■ ఇతర ఉల్లంఘనలకూ వడ్డింపు తప్పదు
■ రేపటి నుంచే అమలు: ఎస్పీ వెల్లడి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: శిరస్త్రాణం(హెల్మెట్) ధరించకుండా వాహనాలు నడపడం, మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన వైఖరి అవలంబించనున్నట్లు ఎస్పీ భూసారపు సత్య ఏసుబాబు స్పష్టం చేశారు. రోడ్డు భద్రతపై ఏర్పాటైన సుప్రీం కోర్టు కమిటీ ఇచ్చిన సిఫారసులను సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి కట్టుదిట్టంగా అమలు చేస్తామన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. హెల్మెట్ ధరించని కారణంగా ఆగస్టు నెలలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో జిల్లాలో 12 మంది మృతి చెందారని వెల్లడించారు. దీనిపై తాము ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ఇకపై నిబంధనలు కచ్చితంగా అమలు చేస్తామన్నారు. శిరస్త్రాణం ధరించని వారి వాహనాలు జప్తు చేస్తామని, లైసెన్సు లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడితే ఆ వాహన యజమాని లైసెన్సును రద్దు చేస్తామని ప్రకటించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిని న్యాయస్థానంలో ప్రవేశపెడతామన్నారు. ఈ తరహా కేసులపై న్యాయస్థానాలు సైతం తీవ్రంగా మిగతా 11లో »

భూ సేకరణ ఉత్తర్వుల ఉపసంహరణ

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం నిర్మాణం కోసం నాగులుప్పలపాడు మండలం కనపర్తిలో ఏపీజెన్‌కో భూములను సేకరించేందుకు జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరిస్తున్నట్లు కలెక్టర్ వి.వినయ్‌చంద్‌కు సమాచారం పంపారు. రాష్ట్ర విద్యుత్తు మౌలిక సదుపాయాలు, పెట్టుబడి శాఖ ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. కనపర్తిలో వాడరేవు థర్మల్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించి జారీ చేసిన భూసేకరణ ఉత్తర్వులను వెనక్కి తీసుకుంటున్నట్లుగా పేర్కొన్నారు. ఈ విషయమై తదుపరి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ప్రభుత్వం సూచించింది.

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

ఒంగోలుకు 20Km దూరంలో గల మద్దిపాడు (మం) గుండ్లాపల్లి వద్ద NH16 ప్రక్కనే ఉన్న అన్ని వసతులు కలిగిన రెస్టారెంట్ అద్దెకు ఇవ్వబడును. Ph: 9849145985.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

గ్లోబల్ శిక్షణ: పేపర్ ప్లేట్, కాండిల్, LED తయారు చేసి ఇంటి నుండి రోజు Rs.2,000- 5000 సంపాదించండి. ముడి పదార్థం ఉచితం. తిరిగి కొనుగోలు ✆ 07210009389, 09818729366.

శ్రీవాసవి క్యాండిల్స్ మార్కాపురం కొవ్వొత్తుల తయారీ ద్వారా రోజుకు 700/- సంపాదన. అచ్చు మైనము అమ్ముతాము. తయారైన క్యాండిల్స్ కొంటాము. ✆ 8367554858.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. రాజమండ్రి, సెల్: 90302 68788.

ప్రముఖ కంపెనీ Health, న్యూట్రినల్ ప్రొడక్టులకు జిల్లా స్థాయిలో Stock పాయింట్ కావలెను. మార్కెటింగ్, సేల్స్ అవసరం లేదు. పెట్టుబడి 3 లక్షలు. ✆ 97058 99295.

COMPUTER EDUCATION

నిరుద్యోగ యువతి, యువకులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించబడును. Qly: 10th pass Age: 18-35, Room-5, B-Block, 3rd Floor Guptha's Square, 60 ft Road, Ongole-8074805914.

A.P.Govt ద్వారా DTP, టాలీ, స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించి జాబ్ కల్పించబడును. ఫ్రీ హాస్టల్, ఫ్రీ భోజన వసతి కలదు. KK కంప్యూటర్స్, ఒంగోలు. ✆ 9963647799.

EDUCATION

Bharathiar University MBA, MCA, M.Sc (CS&IT) M.A, M.Com, M.Sc (All Sub) Ph.D, M.Phil, B.Tech, M.Tech, LLB, Diploma, ITI, B.A, B.Com, BBA, BCA, B.Sc (CS&IT) BLisc, MLisc, CLisc, 10th, Inter. Noble Institute of Education, Milatary Colony, Dargamitta, Nellore. 0861-2330812, 80083 03655.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

YOGA & MEDITATION

శివానంద యోగా కేంద్రము యోగ మాస్టర్.జె.నాగరాజు B.Com., డిప్లమో ఇన్ యోగా, 35 y సర్వీస్ D: 8-321, ఖద్దర్ ఆఫీస్ వీధి, మోర్ ఎదురుగా, MM రోడ్డు, ఒంగోలు. 9848115428, 9676564866.

PEOPLE CARE

OLD AGE HOME

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

REAL ESTATE

HOUSE FOR SALE

కందుకూరు సింహాద్రినగర్ నందు 150 అ॥బోరు, మున్సిపల్ పంపు & ఓవర్‌హెడ్ ట్యాంక్, వెస్ట్రన్ టాయిలెట్, అటాచ్డ్ బాత్రూం వసతులతో ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. Cell: 8500689283.

TO-LET

COMMERCIAL

ఒంగోలు, గోరంట్ల మల్టిప్లెక్స్ ప్రక్కన గల కమర్షియల్ బిల్డింగ్ 4 ఫ్లోర్లు(1500x4) మొత్తంగా లేదా విడివిడిగా గాని అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9849117464.

JOBS

Stericure Pharmacy Pvt Ltd. Wanted Sales Representatives Qlf: Any Degree. Cont: 76749 48648, 72073 74459.

AADHAR Enrollment Work: Required Qualified Operators/ Supervisors in A.P & T.S ✆ 9334395471/ 9608247907. Mail: aadhaarutl@gmail.com.

Required Sr.Accountent with experienced in tally ERP, Import& Export Documentation &E-Filling of, gst in min Experience 3years Ads &Ads-Ongole ads and ads.ong@gmail.com ✆ 9866503699.

Required Supervisiors for PPMS Pvt.Ltd. Q: Degree & Above, H.Q: Ongole. Prefered Marketing Exp, Two wheeler must. Cont: 79955 78837.

ప్రకాశం జిల్లాలో ప్రముఖ దిన పత్రికలో పనిచేయుటకు అసిస్టెంట్ సేల్స్‌మెన్స్ కావలెను. అర్హత: ఇంటర్ పాస్. వయస్సు: 27 సం॥లోపు జీతం: 10,645/- మరియు TA+DA ఇవ్వబడును. సంప్ర: ✆ 97011 12824, 80087 09789.

టంగుటూరు టోల్‌ప్లాజా నందు Jobs కలవు. టోల్ కలెక్టర్‌గా (జీతం 8.5k) ఇంటర్. సిస్టమ్ టెక్నిషియన్‌గా (జీతం 9.5k) B.Tech., 8 Hr డ్యూటి. సంప్ర: 7416398710.

విజన్ ఆటోమొబైల్స్ నందు పనిచేయుటకు టెలికాలర్స్ (M/F), సూపర్‌వైజర్స్, మెకానిక్స్ అర్జంటుగా కావలెను. ఇంటర్వ్యూ శనివారం. సంప్ర: 7799910112.

గోల్డెన్ అమరావతిలో ఓపెన్ ప్లాట్స్ విజయవాడ (VIJ) మార్కెటింగ్ చేయుటకు లేడీ స్టాఫ్ కావలెను. జీతం 20 వేలు, ఇన్‌సెంటివ్ 20 వేలు, డైరెక్టర్: సునీత, VIP రోడ్డు, ఒంగోలు. 9640946525.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్‌వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201.

శ్రీలక్ష్మి రాఘవేంద్ర హోమ్ కేర్ సర్వీస్ 24 గం॥ వృద్ధులకు, పెషెంట్లకు సర్వీస్, ఇంటి/వంట/పిల్లలకు పనివారిని పంపగలము. సంప్ర: 90523 20665, 96423 52665.

రైతు & రైతుబిడ్డలకు మాత్రమే తమ ఊరిలోనే ఉంటూ WHO సర్టిఫైడ్ ఆర్గానిక్ గ్రోత్‌బూస్టర్ (అన్ని రకముల పంటలకు బలం మందు) ప్రమోటర్స్ కావలెను. అర్హత: 8వ తరగతి ఆపైన, జీతం: 8 నుండి 16 వేలు + T.A 90003 98053, 98857 10105.

ఉద్యోగాలు మా సంస్థలో మీ సొంత మండలాల్లో D.O ఉద్యోగాలకై 7th to డిగ్రీ స్త్రీ/పు జీతం 10000/- ఫోన్/మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. Cont:7893866238.

ప్రముఖ కంపెనీలలో పనిచేయుటకు, సూపర్‌వైజర్స్, హెల్పర్స్, ITI ఆల్‌ట్రెడర్స్, ప్యాకర్స్ వెంటనే కావలెను. జీ: 17వేలు+OT, రూం+భోజనం ఫ్రీ. Q: 5th- ఏదైనా డిగ్రీ. Ph: 7097123055, 7097422984.

గుంటూరు, ప్రకాశం జిల్లాలలో ఉద్యోగ అవకాశములు. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగ్‌లో 5 వేలు- 8 వేలు, తరువాత 20 వేలు- 25 వేలు+ బైక్. Cont: 7093886898.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, టీమ్‌లీడర్స్, ఇన్‌చార్జీలు కావలెను. జీతం: 17,000+ OT కలదు. బోనస్ 2000, రూం+ భోజనం ఫ్రీ. Cell: 81253 05238, 98661 87561.

పార్ట్ / ఫుల్‌టైం (ఇంట్లో ఉంటూ) MLM కంపెనీకి వర్క్‌చేస్తూ వారం వారం అధిక ఆదాయం (నిరుద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు) ✆ 8142004925, 7799899869.

ప్రైవేట్ LTD కం॥లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, ఆఫీస్ బాయ్స్, ఇన్‌చార్జ్, హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. జీ: 15800/- OTతో అదనం. రూం+ భోజనం ఫ్రీ. Q: 5th - డిగ్రీ. సంప్ర: 8125286478, 7842422290.

ఫైనాన్స్ కం॥లో Sr./Jr. అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 13 - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. M/F. 7097123016, 7097723016.

ప్రకాశం సూపర్ స్పెషాలిటి హాస్పటల్ ఒంగోలు నందు పనిచేయుటకు ANM/GNM/B.Sc నర్సింగ్ కల్గిన అనుభవం గల నర్సింగ్ సిబ్బంది కావలెను. Cell: 8886688714/713.

సైట్ ఇంజనీర్లు కావలెను. 2 సం॥ల అనుభవం గల వారికి ప్రాధాన్యత. Q: B.Tech Civil, or డిప్లొమో. Mail.bramanjicontractor@gmail.com ✆ 7995557832, Ongole.

అర్జెంటుగా కావలెను. హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥వైజర్స్ జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th-డిగ్రీ. రూం + భో॥ ఫ్రీ. సంప్ర॥ ప్రముఖ Ltd. కం॥ ✆ 9866192534.

సూర్య హాస్పిటల్, కొట్లబజార్ చీరాల నందు పనిచేయుటకు అనుభవం కల్గిన నర్సులు, ఆయాలు కావలెను. ✆ 8977650837.

నవ్యాంధ్ర రాజధాని అమరావతి కేంద్రంగా సంచలన పత్రిక "నేటిచరిత్ర" కు ప్రకాశం జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా విలేకర్లు కావలెను. Cell: 8886026268.

అర్జెంట్‌గా కావలెను: SSBS కంపెనీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు, సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కం॥ ఆపరేటర్స్, హెల్పర్స్. జీతం: 18 - 24 వేలు. ✆ 72860 55526, 70953 08439.

ప్రముఖ లి॥ కంపెనీలలో సూపర్‌వైజర్లు, హెల్పర్స్, ప్యాకర్స్ వెంటనే కావలెను. జీతం: 13,500/- రూం+ భోజనం ఫ్రీ, Qul: 5th to డిగ్రీ. ✆ 93921 66894, 93921 08176.

మర్చంట్ నేవీలో ఉద్యోగావకాశం. 10th పాస్ లేదా ఫెయిల్, వయస్సు: 17-29 సం॥లు మంచి జీతం, chouguleshippingservice@gmail.com 09206221409.

ఎయిర్‌టెల్ నందు పనిచేయుటకు ప్రమోటర్స్ కావలెను. Salary: 10,000/- నుండి 12,000/-ల వరకు. Q: 10th to డిగ్రీ. ఇంటర్వ్యూ తేది:01-09-2017, 02-09-2017 సంప్ర॥ New Airtel Office, పోలీస్ స్టేషన్ బ్యాక్‌సైడ్, మార్కాపురం, అమర్‌నాథ్ TSM.✆ 9908011662.

సిటి హాస్పటల్, సుందరయ్యభవన్‌రోడ్, ఒంగోలుకు M.B.B.S డాక్టరు, రిటైర్డ్, స్టాఫ్ నర్సు/PRo/ఫార్మసిస్టులు కావలెను. cell: 8330939495.

ఒంగోలులో ఎయిర్‌టెల్ ప్రమోటర్‌గా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. Cell: 9701011797, 9849117464.

FACULTY / TEACHERS

ప్రముఖ విద్యాసంస్థలలో ఇంగ్లీషు బోధించుటకు అనుభవం గల స్పోకెన్ ఇంగ్లీషు టీచర్స్ వెంటనే కావలెను. మీరు సం: ✆ 7659958887.

DRIVERS

TATA ఏస్ ఆటోడ్రైవర్స్ కావలెను. ఒంగోలు లోకల్ వారికి ప్రాధాన్యత. లైసెన్స్ బ్యాడ్జి + 20 to 40 సం॥ గలవారు సంప్ర॥ అంజయ్య రోడ్, ఒంగోలు. Cell: 9949788100.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సరదా సరదాగా సెల్ఫీలు



సెల్ఫీ దిగుతున్న ఆర్డీవో, ఎస్డీసీలు

జెల్లివారిపుల్లలచెరువు (రాచర్ల) న్యూస్‌టుడే : రాచర్ల మండలంలోని నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయాన్ని, నెమలిగుండ్ల జలపాతాన్ని ఆర్డీవో పెంచలకిశోర్ మరో ముగ్గురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సందర్శించారు. బుధవారం ఆయన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భాస్కర నాయుడు, నాయక్, రాజశేఖర్‌లు గుండ్లబ్రహ్మేశ్వర జలాశయాన్ని పరిశీలించారు. పరిహారం అందని రైతులతో మాట్లాడారు. రంగనాయకస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై నుంచి జాలువారే నెమలిగుండం జలపాతం అందాలను తిలకిస్తూ గుర్తుండిపోయేలా సెల్ఫీ దిగారు. నల్లమల అడవుల అందాలను, పచ్చని ప్రకృతిని తిలకించారు.

బుగ్గవాగు నుంచి నీరివ్వండి

ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే జనార్దన్

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: బుగ్గవాగు నుంచి సాగర్ కాలువలకు నీరివ్వాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. బుధవారం రాత్రి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన దామచర్ల- జిల్లాకు సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. తాగునీటి చెరువులు పూర్తిగా అడుగంటాయని, ఒంగోలు నగరంలో పది రోజులకు ఒకసారి నీరు ఇస్తున్నామని వివరించారు. నాలుగు టీఎంసీల సాగర్ నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. బుగ్గవాగులో ఉన్న నీటిని ఇస్తే కాసింత ఉపశమనం లభిస్తుందన్నారు. దానికి ముఖ్యమంత్రి వెంటనే తాగునీటి విడుదలకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు దామచర్ల పేర్కొన్నారు. ఒంగోలు మండలం యరజర్లలో ట్రిపుల్ ఐటీకి ప్రతిపాదించిన స్థలాన్ని ఏపీఎండీసీ లీజు నుంచి డీనోటిఫై చేయించి సత్వర చర్యలు తీసుకోవాలని కూడా కోరినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. పెళ్లూరు కాలనీలోని ఎన్నెస్పీ స్థలంలో తెదేపా కార్యాలయం ఏర్పాటుకు అద్దె ప్రాతిపదికన అనుమతి ఇవ్వడానికి జిల్లా అధికారులు దస్త్రాన్ని పంపారని, దానిపై తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు.

దస్త్రాల నిర్వహణ సక్రమంగా లేకపోతే సస్పెన్షన్

పీడీ పోలప్ప



సమావేశంలో సిబ్బందికి సూచనలిస్తున్న డ్వామా పీడీ పోలప్ప

ఒంగోలు గ్రామీణం: క్షేత్ర స్థాయిలో ఉపాధిహామీ దస్త్రాల నిర్వహణ సక్రమంగా లేకపోతే సంబంధిత సిబ్బందిని బాధ్యులను చేసి సస్పెన్షన్ చేస్తామని డ్వామా పీడీ పోలప్ప ఉద్యోగులను హెచ్చరించారు. ఉపాధిహామీ పనుల ప్రగతిపై ఏపీవో, ఈసీ, సాంకేతిక సహాయకులతో బుధవారం పీడీ వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డుల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని, ఎక్కడైనా స్థల సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. పాఠశాలల్లో ఆట స్థలాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పండ్ల మొక్కల పెంపకం లక్ష్యాలను చేరుకోవాలని వివరించారు. సమావేశంలో డ్వామా ఏపీడీలు భవాని, మీరావలి పాల్గొన్నారు.

పాఠశాలల్లో సిలబస్ పూర్తిపై దృష్టి పెట్టండి

విద్యాశాఖ అధికారులకు ఆర్జేడీ ఆదేశం

ఉపాధ్యాయ సంఘాల వినతులు, ఫిర్యాదులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ మూలంగా పాఠశాలల్లో సిలబస్ పూర్తి చేయడంలో వెనుకబడి ఉంటే, ఆ లోపాన్ని సవరించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆర్జేడీ శ్రీనివాసరెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వచ్చిన ఆర్జేడీ- డీఈవో విజయభాస్కర్, ఉప విద్యాశాఖ అధికారులతో వివిధ అంశాలపై మాట్లాడారు. ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసి సిలబస్ ఎంత వరకూ పూర్తయిందో తెలుసుకోవాలని, అవసరమైతే అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అమలు జరిగేలా చూడాలన్నారు. డిజిటల్ బోధన ప్రవేశపెట్టిన పాఠశాలల్లో తరగతులు సక్రమంగా అమలు జరిగేలా చూడాలన్నారు. బదిలీల కౌన్సెలింగ్‌లో తమకు అన్యాయం జరిగిందని కొందరు ఉపాధ్యాయుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఆయా దస్త్రాలను పరిశీలించారు. డీఈవో పూల్‌లో మిగిలి ఉన్న 30 మంది ఉపాధ్యాయులకు పోస్టింగ్‌లు ఇచ్చే అంశంపై చర్చించారు.

పదోన్నతులపై పదనిసలు

వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆర్జేడీని కలిసి అర్జీలు అందజేశారు. గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులుగా స్కూల్ అసిస్టెంట్లకు మాత్రమే అవకాశం ఇవ్వాలని కోరుతూ స్కూల్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చింతల సుబ్బారావు, రమణకుమార్ వినతిపత్రం ఇచ్చారు. 1998లో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలుగా సెకండరీ గ్రేడ్ టీచర్లు పదోన్నతులు పొందారని, తర్వాత వారే స్కూల్ అసిస్టెంట్ కేడర్‌కు పదోన్నతులు పొందారన్నారు. ఎల్ఎఫ్ఎల్ కాకుండా స్కూలు అసిస్టెంట్ సీనియారిటీనే పరిగణలోకి తీసుకోవాలని కోరారు. బదిలీల కౌన్సెలింగ్‌లో అక్రమాలు జరిగాయని, వాటిపై విచారణ జరపాలని బహుజన ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు మద్దిరాల మాధవరావు, కార్యదర్శి వెంకట్రావు, ఇతర సంఘం నాయకులు ఆర్జేడీకి ఫిర్యాదు చేశారు. స్పౌజ్ కేసుల విషయంలో నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. .కొన్ని పోస్టులను అనధికారికంగా బ్లాక్ చేశారని ఫిర్యాదు చేశారు.

మనిషి కాదు.. మృగం

పాశవికంగా చిన్నారిపై హత్యాచారం

నిందితుడిపై 21 చోరీ కేసులు

మూడు నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సత్య ఏసుబాబు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: పీసీపల్లి మండలం పెదఇర్లపాడులో జులై 20వ తేదీన చిన్నారి సియోను కుమారి అపహరణ, హత్య కేసు మిస్టరీ వీడింది. అతికష్టం మీద పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. వివరాలు... మద్యం తెమ్మని బాలిక తండ్రిని పంపి.. చిన్నారిని అపహరించుకుని వెళ్లిన నిందితుడు ముక్కుపచ్చలారని పసి పాప పట్ల అత్యంత పాశవికంగా వ్యవహరించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. బాధతో విలవిలలాడుతున్న బాలికను తీవ్రంగా హింసించి, గొంతుపై కాలేసి తొక్కి క్రూరంగా అంతమొందించాడా దుర్మార్గుడు.. అనంతరం అక్కడి నుంచి ఉడాయించాడు. అప్పటికే పలు కేసుల్లో నిందితుడైన అతడు పోలీసుల కళ్లుగప్పేందుకు చేయని ప్రయత్నం లేదు. సాంకేతికంగా ఎంత ప్రయత్నించినా నిందితుడి ఆచూకీ దొరక్కపోవడంతో పోలీసులు పాత సంప్రదాయ పద్ధతుల్లో దర్యాప్తు కొనసాగించారు. ఎట్టకేలకు నిందితుడిని అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ భూసారపు సత్య ఏసుబాబు వివరాలను వెల్లడించారు.

మద్యానికి కక్కుర్తి పడి..

నెల్లూరు జిల్లా రాపూరు మండలం గుండవోలు గ్రామానికి చెందిన దుగ్గినేటి బ్రహ్మయ్య కుటుంబం పీసీపల్లి మండలం కోదండరామాపురంలో బత్తాయి తోటకు కాపలాదారుగా వ్యవహరిస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. బ్రహ్మయ్య అయిదేళ్ల కుమార్తె సీయోను కుమారికి కడుపునొప్పి రావడంతో జులై 20వతేదీ ఆర్ఎంపీ వైద్యుడికి చూపించేందుకు పెదఇర్లపాడు గ్రామానికి వచ్చారు. అక్కడ ఒక యువకుడు పరిచయమై.. తాను తన అక్క, తమ్ముళ్లను వెతుక్కుంటూ వచ్చాననీ, ఒక కాల్ చేసుకుంటానని బ్రహ్మయ్యను సెల్ ఫోన్ అడిగి తీసుకున్నాడు. ఆ క్రమంలోనే వారిద్దరి మధ్య పరిచయం పెరిగింది. సదరు యువకుడు బ్రహ్మయ్యకు రూ.200 ఇచ్చి మద్యం తెమ్మని పంపించాడు. బ్రహ్మయ్య తన కుమార్తెను అతడి వద్ద వదిలిపెట్టి మద్యం తెచ్చేందుకు వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి సదరు యువకుడితోపాటు తన కుమార్తె సైతం కనిపించలేదు. దాంతో ఆందోళనకు గురైన బ్రహ్మయ్య స్థానికులను విచారించిన అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అప్రమత్తమై జిల్లా అంతటా గాలించినా సదరు నిందితుడి ఆచూకీ దొరకలేదు. రెండు రోజుల తర్వాత బాలిక అపహరణకు గురైన కొద్ది దూరంలోని చెరువులో శవమై కనిపించింది. అపహరించిన నిందితుడు దుర్మార్గంగా లైంగిక దాడి చేసి బాలికను హతమార్చినట్లు తెలిసింది.

నిందితుడు ఎవరో తెలిసినా..

కేసు దర్యాప్తును ప్రారంభించిన పోలీసులు- బ్రహ్మయ్యతో మాట్లాడిన రోజే సదరు నిందితుడు అదే ప్రాంతంలో ఒక కూరగాయల బండి వద్ద వెలుతుర్లవారిపల్లెలో తన సోదరి డబ్బయమ్మ గురించి ఆరా తీసినట్లు గుర్తించారు. దాని ఆధారంగా నిందితుడు ఎవరనేది పోలీసులు రోజుల వ్యవధిలోనే గుర్తించారు. పొన్నలూరు మండలం సింగరబొట్లపాలేనికి చెందిన రాపూరి పెదపేరయ్య అలియాస్ పెద్దోడు, అలియాస్ శ్రీనుగా గుర్తించారు. అతడి ఫొటోలు సైతం అప్పట్లోనే సేకరించి... నిందితుడి కోసం వేట ముమ్మరం చేశారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో గాలించినా ప్రయోజనం లేకపోయింది. నిందితుడి బంధువులను తీసుకువచ్చి విచారించినా.. అతడు ఎక్కడున్నాడనే విషయంలో ఏ మాత్రం ఆధారం సాధించలేకపోయారు.

స్థావరాలు మారుస్తూ...

నిందితుడు పెద పేరయ్య మామూలోడు కాదు, అతడిపై వివిధ ప్రాంతాల్లో 21 చోరీ కేసులు నమోదై ఉన్నాయి. మూడు నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. అతడి కుటుంబానికీ నేరచరిత్ర ఉంది. గతంలో రెండు సార్లు పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించిన కారణంగా తాను గతంలో పోలీసులకు పట్టుబడిన విషయాన్ని గుర్తించిన నిందితుడు.. ఈ సారి చాలా వ్యూహాత్మకంగా వ్యవహరించాడు. పోలీసులకు చిక్కకుండా తన క్రిమినల్ బ్రెయిన్‌ను ఉపయోగించాడు. పదే పదే స్థావరాలు మార్చాడు. పది రోజుల కంటే ఎక్కడా ఎక్కువగా ఉండేవాడు కాదు. బంధువులు, కుటుంబీకులతోనూ అందుబాటులోకి రాలేదు. దీంతో పోలీసులకు ఈ కేసును ఓ కొలిక్కి తేవడం కత్తిమీద సాములా మారింది. ఇటీవల ప్రతి కేసులోనూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న పోలీసులు.. పదేళ్లు వెనక్కు వెళ్లారు. పాత దర్యాప్తు విధానాలను అవలంబించారు. దర్యాప్తులో భాగంగా వస్తున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు క్రోడీకరించుకుంటూ ముందుకు సాగారు. ఆ క్రమంలోనే సీసీఎస్ కానిస్టేబుళ్లు ఒకరికి కచ్చితమైన సమాచారం అందింది. నరసరావుపేట- చిలకలూరిపేట మధ్య కమ్మవారిపల్లెలో నిందితుడు సుబాబుల్ కొడుతున్నట్లు సమాచారం తెలుసుకుని అక్కడకు వెళ్లారు. అక్కడి యజమానితో గొడవపడి, అప్పటికే నిందితుడు అక్కడి నుంచి మకాం మార్చినట్లు తెలుసుకున్నారు. తర్వాత గుంటూరు జిల్లా పొన్నూరు రైల్వే వంతెన కింద తాత్కాలిక నివాసంలో ఉన్నట్లు గుర్తించారు. కందుకూరు డీఎస్పీ కె.ప్రకాశరావు ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం వెళ్లి నిందితుడిని పట్టుకుంది. అతడి నుంచి సీయోను కుమారి చెవి దుద్దులు, గుంటూరులో తాకట్టు పెట్టిన వెండి పట్టీలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం విజంనంపాడు గ్రామంలోని పాత పశువుల వైద్యశాలలో తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నట్లు పోలీసు విచారణలో వెల్లడైంది. కేసును త్వరితగతిన ఛేదించిన కందుకూరు డీఎస్పీ కె.ప్రకాశరావు, కనిగిరి సీఐ ఎం.సుబ్బారావు, కందుకూరు ఎస్.ఐ టి.శ్రీరామ్, పీసీపల్లి ఎస్.ఐ డి.రామకృష్ణ, పామూరు ఎస్.ఐ వి.సాంబశివయ్య, సీసీఎస్ ఎ.ఎస్.ఐ. వెంకటేశ్వరరెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు బాల, చంద్ర, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, ఖాదర్, అంజిబాబును ఎస్పీ సత్యఏసుబాబు అభినందించారు. విలేకరుల సమావేశంలో ఎస్‌బీ డీఎస్పీ యు.నాగరాజు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాల ఢీ

విద్యార్థి మృతి, అపస్మారక స్థితిలో మరొకరు



మృతి చెందిన యువకుడు కాశీవిశ్వనాథ్‌రెడ్డి



చికిత్స పొందుతున్న ఇమ్మానియేల్

పులిపాడు(ముండ్లమూరు), న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒక విద్యార్థి మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన మండలంలోని పులిపాడు సమీపంలో తేజా రెస్టారెంట్ వద్ద బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పులిపాడు గ్రామానికి చెందిన గుంటక కాశీవిశ్వనాథ్‌రెడ్డి (20) ద్విచక్ర వాహనంపై దర్శికి వెళ్తున్నాడు. దర్శి, ముండ్లమూరు సరిహద్దు ప్రాంతంలో ఉన్న తేజా రెస్టారెంట్ వద్దకు చేరుకోగానే దర్శి నుంచి పసుపుగల్లు వైపు మరో ఇద్దరితో ద్విచక్ర వాహనంపై వస్తున్న వరగాని ఇమ్మానియేల్ ఢీ కొట్టడంతో కాశీవిశ్వనాథ్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన ఇమ్మానియేల్ అపస్మారక స్థితిలోకి వెళ్లారు. అతనితో పాటు ద్విచక్ర వాహనంపై వచ్చిన కంభంపాటి రవి అక్కడ నుంచి పరారయ్యారని స్థానికులు తెలిపారు. ఇమ్మానియేల్‌ను చికిత్స నిమిత్తం దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. గుంటక నారాయణ, పార్వతిలకు ఇమ్మానియేల్ ఒక్కడే కుమారుడు కావడంతో తల్లిదండ్రులు గుండేలు పగిలేలా రోదిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన దర్శి ఎస్సై సుబ్రహ్మణ్యం సంఘటన జరిగిన ప్రాంతం తమ పరిధిలో లేదని ముండ్లమూరు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముండ్లమూరు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



వెంకటసుబ్బయ్య మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై శ్రీకాంత్

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: మార్కాపురం విజయాటాకీస్ ప్రాంతంలోని ఆయేషా మసీదు సమీపంలో మంగళవారం రాత్రి... ఓ వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతిచెందాడు. పట్టణ ఎస్సై బి.శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు... కర్నూలు జిల్లా నంద్యాల మండలం గుంతనాలకు చెందిన ముల్లపాటి వెంకటసుబ్బయ్య (38) బట్టల వ్యాపారం చేసుకుంటూ గత నాలుగేళ్లుగా మార్కాపురంలోనే ఉంటున్నారు. నికరంపల్లి గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి అనే మహిళతో మసీదు సమీపంలోని ఓ ఇంటిలో సహజీవనం చేస్తున్నారు. వీరికి ఓ కుమారుడు. మంగళవారం సాయంత్రం బజారుకు వెళ్లిన వెంకటసుబ్బయ్య ఇంట్లోకి కావాల్సిన వంట సామగ్రిని తెచ్చాడు. సుమారు 8 గంటల సమయంలో ఇంట్లో కుమారుడితో కలిసి ఆడుకుంటుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో ఆందోళనకు గురైన ఆదిలక్ష్మి సమీపంలోని ఓ ఆర్ఎంపీ వైద్యుడిని తీసుకొచ్చింది. అప్పటికే ఆయన మృతిచెందినట్లు ఆర్ఎంపీ వైద్యుడు తేల్చాడు. ఈ నేపథ్యంలో ఆదిలక్ష్మి... మృతదేహాన్ని అక్కడే వదిలేసి పెద్దారవీడు మండలం సుంకేసులలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లింది. పరిసర నివాసితుల ద్వారా సమాచారం అందుకున్న వీఆర్వో గాలీబ్ బుధవారం ఉదయం విషయాన్ని పట్టణ పోలీసులకు తెలియజేశారు. ఎస్సై బి.శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరకుని మృతదేహాన్ని పరిశీలించారు. ముక్కులోంచి రక్తం కారుతుండడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.

ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధం

డ్రైవర్ అప్రమత్తతతో 44 మంది సురక్షితం



ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు



బస్సు డ్రైవర్ కేశవ

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధమైన సంఘటన మండలంలోని వేములపాడు ఘాట్ వద్ద మహమ్మదాపురం క్రాస్‌రోడ్డులో ఒంగోలు - నంద్యాల రాష్ట్రీయ రహదారిపై బుధవారం వేకువజామున జరిగింది. కడప నుంచి విజయవాడకు వెళ్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. డ్రైవర్ అప్రమత్తతతో 44 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో ఇంజిన్ నుంచి పొగలు రావడంతో గమనించిన డ్రైవర్ ఎస్.కేశవ ప్రయాణికులను అప్రమత్తం చేశారు. వారు బస్సు నుంచి హడావిడిగా దిగేలోపే బస్సులో పొగలు కమ్మేశాయి. అరగంట వ్యవధిలో బస్సు మొత్తం కాలిపోయింది. అసలే అటవీప్రాంతం కావడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఉదయం 2 గంటలకు ప్రమాదం జరగ్గా పోలీసులు, అగ్నిమాపక వాహనం వచ్చేసరికి 4 గంటలయింది. అరగంట వ్యవధిలో వాహనం పూర్తిగా కాలిపోయింది. కాగా ట్రావెల్స్ సర్వీసుకు చెందినవారు వెంటనే ప్రయాణికులకు సుమోలు ఏర్పాటు చేసి గమ్యస్థానాలకు చేర్చారు. కడప నుంచి రాత్రి 9.30 గంటలకు బయలుదేరింది. మార్గమధ్యంలో అకస్మాత్తుగా జరిగిన ప్రమాదంలో కడపకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థులు గణేషరెడ్డి, శైలజలకు చెందిన ధ్రువపత్రాలు, లాప్‌ట్యాప్‌లు కాలిపోయాయి. దీంతో విద్యార్థులు ఆందోళన చెందారు. ప్రయాణికులకు చెందిన 50 శాతం లగేజి వెనుక ఉన్న క్యారేజీలో ఉండటంతో వెంటనే బయటికి తీశారు. ప్రమాద సమయంలో ముగ్గురు వృద్ధులు, నలుగురు పిల్లలు ఉండగా చివరి నిమిషంలో బయటకు తీసుకొచ్చినట్టు ప్రయాణికులు తెలిపారు.

పెద్ద ప్రమాదం తప్పింది

వేములపాడు ఘాట్ రోడ్డు దిగిన వెంటనే వాసన రావడంతోపాటు ఇంజిన్‌లో నుంచి కొద్దిపాటి పొగను వస్తుండడంతో గమనించి బస్సును నిలివేశాను. వెంటనే ప్రయాణికులు దిగిపోవాలని కేకలు వేశాను. అడవిప్రాంతం కావడంతో దొంగలు బస్సును నిలిపివేశారేమోరని కొంతమంది దిగిరాలేదు. వెంటనే నేను, క్లీనర్ బస్సు తగలబడి పోతోందని కేకలు వేయడంతో వారు హాహాకారాలతో దిగేశారు. వృద్ధులు, పిల్లలను దించడానికి కొంత సమయం పట్టింది. పెద్దప్రమాదం త్రుటిలో తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. **- ఎస్.కేశవ**

గిద్దలూరు

వరి నాట్లలో మెలకువ అవసరం

కంభం, న్యూస్‌టుడే : అన్నదాతలు వరినాట్లు వేసే సమయంలో మడిలో 20 కేజీల జింక్‌సల్ఫేట్‌ను చల్లుకోవాలని, నారు కొసలు తుంచి వేయాలని వ్యవసాయాధికారి మీరయ్య తెలిపారు. బుధవారం మండలంలోని కంభం, జంగంగుంట్ల గ్రామాల్లో అన్నదాతలు సాగుచేసిన పత్తి, వరినాట్ల మడులను పరిశీలించారు. జాగ్రత్తలు వివరించారు. పత్తి పంటలో బోరాన్ లోపాలను గుర్తించారు. ఏఈవో రామకృష్ణ, ఎంపీఈవో కవిత, రైతులు పాల్గొన్నారు.



చిత్తడిగా మారిన పాములపల్లె రహదారి

వానొస్తే ఆగిపోవాల్సిందే!



కొంగళవీడు రహదారిలో...

అధ్వానంగా గిద్దలూరు రహదారులు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : చిన్నపాటి వాన పడినా గిద్దలూరు నగర పంచాయతీలోని కొన్ని రహదారులు రాకపోకలు సాగించడానికి ఇబ్బందికరంగా మారుతున్నాయి. నల్లబండవీధిలోని పాములపల్లె రహదారి, కొంగళవీడు రహదారిలోని మూడు కుళాయిల వద్ద, క్లబ్ రహదారిలోని ఆర్‌సీఎం చర్చి తదితర ప్రాంతాల్లో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. గిద్దలూరు- నంద్యాల రహదారి నుంచి కోటగడ్డ వీధిలోకి వెళ్లే రహదారిలోకి పక్కకాలువలోని వ్యర్థాలు చేరుతున్నాయి. వీటిని తొలగించకపోవడంతో స్థానికులు నడిచివెళ్లలేకపోతున్నారు. వాననీరు నిలిచిన ప్రాంతాల్లో దోమలబెడద అధికమైందని స్థానికులు వాపోతున్నారు. పాలకులు, అధికారులు చొరవ తీసుకుని ఈ రహదారులపై మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని ఆయా ప్రాంతీయులు కోరుతున్నారు. ఈ సమస్యపై నగర పంచాయతీ కమిషనరు పి.కృష్ణమూర్తిని వివరణ కోరగా తమ పరిధి లోతట్టు ప్రాంతాల రహదారులను అభివృద్ధి చేయడానికి రూ.40 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు. కౌన్సిల్ ఆమోదం పొందిన వెంటనే ఉన్నత అధికారులకు పంపిస్తామని అన్నారు.



ఆర్‌సీఎం చర్చి ఎదురుగా నిలిచిన వాననీరు



మాట్లాడుతున్న సీడీపీవో ధనలక్ష్మి

బలహీన బాలలపై ప్రత్యేక శ్రద్ధ

ఆర్టీసీ బస్టాండ్ (కంభం), న్యూస్‌టుడే : బలహీనమైన పిల్లల పట్ల తల్లులు, అంగన్‌వాడీ కేంద్ర నిర్వాహకులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సీడీపీవో ధనలక్ష్మి, తురిమెళ్ల ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ కృష్ణకుమార్ తెలిపారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టారు పరిధిలోని 30 మంది బలహీన పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తల్లులకు ప్రత్యేక అవగాహన, పౌష్టికాహారంలో వైవిధ్యాల గురించి తెలిపారు. కార్యకర్త వసంత, సెక్టారు పరిధిలోని కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాచారం నమోదు తప్పనిసరి

కొమరోలు, న్యూస్‌టుడే : జిల్లాలోని మండల పరిషత్ కార్యాలయాలకు ఇటీవల సరఫరా చేసిన ఏడు రిజిస్టర్లలో 2015 నుంచి ఇప్పటివరకూ సంబంధిత వివరాలు వెంటనే నమోదు చేయాలని జిల్లా పంచాయతీరాజ్ ఫైనాన్స్ మేనేజరు వెంకట్రామిరెడ్డి కోరారు. బుధవారం ఆయన కొమరోలు మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. సెప్టెంబరు నెలలో కేంద్రప్రభుత్వ తనిఖీ బృందం ఈ రికార్డులను పరిశీలిస్తుందని అన్నారు. ఎంపీడీవో డి.నరసయ్య, ఉపాధిహామీ పథకం ఏపీవో పుష్పరాణి పాల్గొన్నారు.

పాఠశాలల్లో పచ్చదనం పెంపు

ఉయ్యాలవాడ (గిద్దలూరు పట్టణం): పాఠశాలల్లో పచ్చదనం పెంపొందించేందుకు పాటుపడతామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.సత్తార్ అన్నారు. బుధవారం ఉదయం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన మన మార్పు సేవా సంఘం ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కను చెట్టుగా పెంచుతామన్నారు. మన మార్పు సేవా సంఘం అధ్యక్షుడు డి.సురేష్, ఉపాధ్యక్షుడు వి.రాజు, సహాయకార్యదర్శి జె.విక్టర్, సభ్యులు యు.ఓబయ్య, విక్రమ్, పోలయ్య, అరుణ్‌కుమార్, ఎం.చెన్నయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

పరిహారం త్వరగా అందేలా చర్యలు



రైతుల సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీవో పెంచల కిశోర్, ఎస్డీసీ భాస్కరనాయుడు

చినగానిపల్లి (రాచర్ల) న్యూస్‌టుడే : గుండ్లబ్రహ్మేశ్వర జలాశయానికి భూములు ఇచ్చిన రైతులకు త్వరగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో పెంచల కిశోర్ అన్నారు. బుధవారం చినగానిపల్లి సమీప గుండ్లబ్రహ్మేశ్వర జలాశయం వద్ద రైతులతో మాట్లాడారు. సగం మందికే పరిహారం ఇచ్చారని, మరో 140 ఎకరాల రైతులకు పరిహారం ఇవ్వకుండానే పనులు చేపడుతున్నారని కొందరు రైతులు ఆయనకు తెలిపారు. తమకు పరిహారం చెల్లించే వరకూ పనులు నిలిపివేయాలని కోరారు. రికార్డులు పరిశీలించి పరిహారం చెల్లింపుల్లో జాప్యం లేకుండా చేస్తామని ఎస్డీసీ భాస్కరనాయుడు తెలిపారు. డీటీ చెన్నకేశవులు, చోళ్లవీడు సర్పంచి ముత్యాల మధు, వెనుతుర్లపాడు సహకార సంఘం మాజీ అధ్యక్షుడు పగడాల రమేష్, పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవో నెలిమగుండ్ల రంగ నాయకస్వామి ఆలయం పక్కనున్న జలపాతాన్ని సందర్శించారు. నల్లమల అడవుల అందాలని తిలకించారు.

ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

జంగంగుంట్ల (కంభం), న్యూస్‌టుడే : జంగంగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి చేసిన కృషి అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు డి.రామాంజనేయరెడ్డి తెలిపారు. బుధవారం పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన కె.అలివేణి, జి.వి.రంగయ్య, కె.శంకరరావు, వలి, సిహెచ్.చెంచయ్య నాయుడు, కె.రోహిణిలను వారు దుశ్శాలువ, పూలమాలలతో సత్కరించారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులను సత్కరించారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న హెచ్.ఎం., ఉపాధ్యాయుల బృందం



ఉపాధ్యాయులు, ఎంఈవోను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థుల అభివృద్ధికి కృషి

చోళ్లవీడు (రాచర్ల) న్యూస్‌టుడే : వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధికి అంతా తోడ్పడాలని ఎంఈవో ఎం.కాశీ ఈశ్వరరావు అన్నారు. బుధవారం చోళ్లవీడు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులకు నిర్వహించిన సన్మాన సభలో ప్రసంగించారు. చోళ్లవీడు పాఠశాల నుంచి బదిలీ అయిన ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బరామిరెడ్డి, ఉపాధ్యాయులు జి.శాయన, పీఎం షరీఫ్, అనితలతో పాటు ఎంఈవోను సన్మానించారు. ఉన్నత పాఠశాల హెచ్.ఎం. రామానాయక్, ఇతర హెచ్.ఎం.లు జి.పుల్లయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, అలీ, ఎస్ఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులు. ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు దుశ్శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. సోమిదేవపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులు వేణుగోపాల్, పుల్లయ్య, అబ్దుల్‌రజాక్, అహ్మద్‌అన్సారీలను సర్పంచి రామసుబ్బమ్మ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, దుశ్శాలువాలు, పూలమాలలు, బహుమతులతో సన్మానించారు.



సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

నవరత్నాల పథకాలతోనే రాజన్న రాజ్యం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించిన నవరత్నాల పథకం అమలుతో రాజన్న రాజ్యం సాధ్యమవుతుందని గిద్దలూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి ఐ.వి.రెడ్డి అన్నారు. ఆయన బుధవారం సాయంత్రం గిద్దలూరు నగరపంచాయతీ విఠా సుబ్బరత్నం కల్యాణమండపం ఆవరణలో జరిగిన నవరత్నాల సభలో ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. వైఎస్ పాలన స్వర్ణయుగమన్నారు. ప్రజల సంక్షేమం మరచి తెదేపా నాయకులు సంపాదనే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ డా.రంగారెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు చెన్ను విజయ, వైకాపా మండల కన్వీనర్లు, ఆరు మండలాల్లోని వైకాపా నాయకులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఐ.వి.రెడ్డి

గిద్దలూరు

మార్కెట్ ధరలు

టమోటా-45, పచ్చిమిర్చి-45, దొండకాయలు-25, బంగాళదుంపలు-30, బెండ-30, బీట్‌రూట్-50, కాకర-50, క్యాబేజి-30

తెరపై ఈనాడు

గిద్దలూరు పట్టణం: వెంకటేశ్వర– అర్జున్‌రెడ్డి, నటరాజ్– జయ జానకి నాయక, కృష్ణ– ఆనందో బ్రహ్మ, శ్రీనివాస– వివేకం, **బేస్తవారపేట** : కళ్యాణి - వివేకం, ఊర్వశి - ఆనందో బ్రహ్మ **కంభం**: వెంకటేశ్వర: వివేకం, స్టార్: వీఐపీ-2, విక్టరీ: జయ జానకి నాయక

ఎమ్మెల్యే బావమరిది రుణ కమిటీలో సభ్యుడా?

ఎస్సీ నాయకుల నిరసన, ధర్నా ఎమ్మెల్యే హామీతో సమసిన వివాదం

కంభం, న్యూస్‌టుడే : రుణ కమిటీకి కాని మండలానికి కాని సంబంధం లేని ఎమ్మెల్యే బావమరిది మంగళవారం రాత్రి 11 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయంలో ఉండి రుణ అర్హుల జాబితాను తయారు చేయడం ఎంతవరకు సమంజసమో చెప్పాలని ఎస్సీ నాయకులు షాలేంరాజు, కాటమాల చెన్న కేశవరావు, పానుగంటి సతీష్, జయరాజు కోరారు. అర్హులకు న్యాయం జరిగివరకూ ఆందోళన విరమించేది లేదన్నారు. బుధవారం ఉదయం ఎంపీడీవో కార్యాలయానికి తాళాలు వేసిన వారు మధ్యాహ్నం 12 గంటల వరకూ నిరసన, ధర్నా కొనసాగించారు. లోపలికి ఎవరూ వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ వ్యవహారంలో ఎంపీడీవో నిర్మలాజ్యోతి వ్యవహార శైలి ఎస్సీల మనోభావాలను దెబ్బతీసేలా ఉందన్నారు. ఏఎస్సై అహరోన్ సిబ్బందిని లోపలికి పంపించడానికి విఫలయత్నం చేశారు. ఎంపీడీవో, ఎమ్మెల్యే తమకు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు తమ నిరసన, ధర్నాను ఆపేది లేదని భీష్మించారు. ఏఎస్సై సమాచారం ఇవ్వడంతో ఎంపీడీవో 11.30 తర్వాత అక్కడికి చేరుకున్నారు. ఆమెకు వ్యతిరేకంగా ఎస్సీ నాయకులు నినదించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు రుణాల లబ్ధిదారులకు, కమిటీ సభ్యులకు తెలియకుండా, రుణ వివరాలను రాత్రికి రాత్రే వెబ్‌సైట్‌లో ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే బావమరిది రుణ కమిటీలో సభ్యుడా అని వారు ప్రశ్నించగా 'ఆయన కూర్చోలేదు. జాబితా తీసుకుని వెళ్లిపోయారు. నా స్థానంలో ఉన్నవారు ఎవరైనా ఇలానే చేస్తారు. నేను సెలవులో ఉన్నా. ఈ పని నిర్వహణ బాధ్యత సూపరింటెండెంట్‌దే. ఈ రుణాల అంశానికి నాకూ ఎటువంటి సంబంధం లేదు. నేను విధుల్లో చేరేసరికి ముఖాముఖి నిర్వహించలేదని తేలడంతో చర్యలు తీసుకున్నా. కమిటీ సభ్యుల సంతకాలున్న జాబితానే పంపిస్తాం' అని ఆమె తెలిపారు. చివరకు ఎస్సీ నాయకులతో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి చరవాణిలో మాట్లాడారు. అర్హులైన వారికి ఎంపీడీవో న్యాయం చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఆ విషయాన్ని ఎంపీడీవో నిర్మలాజ్యోతి కూడా ఎస్సీ సంఘ నాయకులకు తెలపడంతో పోలీసులు కార్యాలయానికి వేసిన తాళాలను తీయించారు. ఎంపీడీవోను, సిబ్బందిని లోపలికి పంపించారు.


ఎంపీడీవో కార్యాలయం ఎదుట చర్చలు జరుపుతున్న ఎస్సీ నాయకులు, ఎంపీడీవో నిర్మలాజ్యోతి, పోలీసులు

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram City Union Finance Ltd., Darsi, Prakasam District, issue the following notice to the general public.

My client intends to grant loan to the applicants 1. Polamreddy Leelavathi, W/o Late Chinna Venkata Reddy. 2. Polamreddy Ramana Reddy, S/o Late Chinna Venkata Reedy, 3. Polamreddy Yogananda Reddy, S/o. Late Chinna Venkata Reddy, 4. Polamreddy Yashovardhan Reddy, S/o. Late Chinna Venkata Reddy, all are R/o. Giddaluru village and Mandal, Prakasam District submitted that the following documents to create the same as security for the Trade Finance. On Careful scrutiny of the documents I have submitted that my legal Opinion as follows for the property as security by of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the address 7 days from the date of this notice. Otherwise later objections will not bind my client in this regard.

Schedule: Prakasam District - Markapur Registrar District - Giddaluru Sub- Registration District - Giddalur Mandal - Giddaluru Revenue Village, Old S.No. 395/B5, New S.No. 395/B5A, Extent; Ac.0-74 Cents out of Extent Ac. 2-94 cents land bounded by:- **East:** The land of Bodanapu Pedda Pitchi Reddy, **South:** The Land of Bodanapu Pedda Pitchi Reddy, **West:** Giddaluru to Kadapa Road, **North:** The lands of Seelam Bala Krishna and others.

Sd/- G. Sreenivasula Reddy, B.Sc., L.L.B.,
Advocate Notary,
Darsi
Darsi,
Dt: 21.08.2017

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీమతి ఏలెం పుల్లమ్మ భర్త లేటు వెంకటయ్య గారి వల్ల సరియైన సంజాయిషి పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ నోటీసులోని షెడ్యూలు దాఖలా ఆస్థిపై మా క్లయింట్ మహారాజశ్రీ గిద్దలూరు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో **O.S. 184/2017** గల దావా మరియు అదే దావాలో **I.A. 299/2017** వేసి మధ్యంతర వుత్తర్వులు పొంది యుండినారు. అయితే సదరు దావాలోని ప్రతివాదులు (1) ఏలెం రంగస్వామి తండ్రి లేటు నారయ్య (2) ఏలెం శ్రీనివాసులు అలియాస్ శ్రీను తండ్రి లేటు నారయ్య (3) కోరె సుబ్బరామయ్య తండ్రి లేటు పిచ్చయ్య (4) సిరిగిరి వెంకటేశ్వర్లు అలియాస్ కొండలు తండ్రి లేటు బాలరంగయ్య (5) ఉదయగిరి వీరయ్య తండ్రి రామయ్య (6) సిరిగిరి రంగనాయకులు తండ్రి పిచ్చిరంగయ్య గార్ల యదార్థ పరిస్థితులను మభ్యపరచి షెడ్యూల్ ఆస్థిని పరాధీనము చేయుటకు తీవ్రమైన ప్రయత్నములు చేయుచున్నట్లు మా క్లయింట్ మాకు తెలియజేయుచున్నారు.

కావున ఇందుమూలముగా అందరికి తెలియజేయునది ఏమనగా షెడ్యూల్ ఆస్థిపై ఎవరైనా ఎటువంటి క్రయ, విక్రయ లావాదేవీలు జరిపిన యెడల అవి చట్ట, న్యాయరీత్యా చెల్లవనియు సదరు క్రయ, విక్రయ వ్యవహారములు మా క్లయింట్‌కు గాని, ఆమె కుమారుడు ఏలెం వెంకటరంగయ్య రిటైర్డ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్‌కు గాని ఏ రకంగా బంధించపజాలవని మరియు అట్టి క్రయ విక్రయ గౌరవ కోర్టు తీర్పునకు లోబడి వుండవలసి వచ్చునని ఖండితముగా తెలియజేయడమైనది.

షెడ్యూల్: ప్రకాశంజిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గిద్దలూరు సబ్ - రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, రాచర్ల మండలం, అనుమలపల్లె గ్రామం, అనుమలపల్లె ఇలాకా స.నెం. 550, విస్తీర్ణం: ఎ.0.32 1/2 సెంట్లు.

హద్దులు: తూర్పు: లేట్ పార్శ సంజీవయ్య మరియు ఇతరులు **దక్షిణం**: ఉదయగిరి వీరయ్య మరియు ఇతరులు **పడమర**: కోరె సుబ్బరామయ్య మరియు ఇతరులు **ఉత్తరం**: యమా వెంకటేశ్వర్లు మరియు ఇతరులు.

గిద్దలూరు
తేది: 30-08-2017

ఇట్లు:-
శ్రీ తాటిశెట్టి రామమోహన్
శ్రీమతి కాల్వ సత్యసులోచన,
అడ్వకేట్స్, గిద్దలూరు


మాట్లాడుతున్న శివశంకర్ రెడ్డి

గ్రామీణబ్యాంకుల్లో పెద్దది ఏపీజీబీ

కందులాపురం కూడలి(కంభం), న్యూస్‌టుడే : గ్రామీణ బ్యాంకుల్లో అతిపెద్దది ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు అని రీజినల్ మేనేజర్ శివశంకర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కందులాపురం కూడలిలో ఏర్పాటు చేసిన గృహ రుణమేళా అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. బంగారు, కాపు రుణాలపై వడ్డీని తగ్గించాలని కొందరు ఖాతాదారులు కోరారు. కందులాపురం కూడలిలో నూతన బ్రాంచితో పాటు ఏటీఎంను ఏర్పాటు చేయాలన్నారు. మేనేజర్ పోలిరెడ్డి, శ్రీశైలం, కాణిపాక నిత్యాన్న పూర్ణ సత్రాల అధ్యక్షుడు గోళ్ల సాంబశివరావు, మురళి, క్షేత్రాధికారి తోరణ్ కుమార్, ఖాతాదారులు, ప్రజలు పాల్గొన్నారు.

బేస్తవారపేట : తక్కువ వడ్డీకి గృహ రుణాలు మంజూరు చేయనున్నట్లు ఏపీజీబీ రీజినల్ మేనేజర్ శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆవరణలో బుధవారం గృహ రుణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ స్వాతి, వెలుగు ఏపీఎం నాగశంకర్ రావు, సీసీ గురవయ్య, క్షేత్ర అధికారి సుబ్బారావు, అసిస్టెంట్ మేనేజర్ దీప్తి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివాహిత మౌనపోరాటం

పిల్లలు పుట్టలేదంటూ వేధిస్తున్నారని ఆందోళన

కుక్కలవారిపాలెం, (చినగంజాం), న్యూస్‌టుడే: భర్త, అత్తమామల వేధింపులు భరించలేక ఓ వివాహిత మౌన పోరాటానికి దిగింది. పిల్లలు పుట్టలేదని, అదనపు కట్నం తీసుకురావడంలేదని నిత్యం హింసిస్తున్నారని ఆమె కన్నీటిపర్యంతమైంది. న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తానంటూ ఆమె మహిళా సంఘాలతో పాటు బుధవారం ఆందోళనకు దిగారు. బాధితురాలి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కొత్తపేటకు చెందిన గాలి సుబ్బరావమ్మకు 2014లో చినగంజాం మండలంలోని కుక్కలవారిపాలేనికి చెందిన మేనమామ కుమారుడు రామకృష్ణారెడ్డితో వివాహం అయింది. అప్పటి నుంచి తనను భర్త రామకృష్ణారెడ్డి, బావ సాంబశివారెడ్డి, అత్తామామలు శ్రీనివాస రెడ్డి, రమణమ్మలు అదనపు కట్నం తెమ్మని వేధిస్తున్నారు. పిల్లలు పుట్టలేదని దుర్భాషలాడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తిండి కూడా పెట్టకుండా పస్తులుంచుతున్నారని ఆమె వాపోయింది. ఇంటిలోకి రానివ్వకుండా తాళం వేసి ఇబ్బంది పెడుతున్నారన్నారు. తనకు తల్లిదండ్రులు, రక్త సంబంధీకుల అండ లేకపోవడంతో వారు పేట్రేగిపోతున్నారన్నారు. తన భర్త రామకృష్ణారెడ్డికి మరో యువతితో వివాహం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు.


భర్త రామకృష్ణారెడ్డితో పెళ్లినాటి చిత్రం


అత్తవారింటి ముందు మహిళా సంఘాలతో కలిసి సుబ్బరావమ్మ నిరసన

పోలీసులకు ఫిర్యాదు

న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. ధర్నాలో సుబ్బరావమ్మకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలు మర్రి విజయ, జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు సాయిని భ్రమరాంబ, ప్రజా సంఘాల నాయకులు జి.ప్రతాప్ కుమార్, మర్రి రామకృష్ణారెడ్డి తదితరులు నిలిచారు. ధర్నా చేస్తున్న సమయంలో రామకృష్ణారెడ్డి అక్కడకు వచ్చారు. భార్య, మహిళా సంఘాల వారితో అతను వాగ్వాదానికి దిగాడు. ఆ సమయంలో పోలీసులు అతన్ని స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ విషయమై ఎస్సై కొమరిశెట్టి సురేష్‌ను ప్రశ్నించగా భర్త, అత్తామామలకు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. భార్యను కాపురానికి తీసుకెళతానని భర్త రామకృష్ణారెడ్డి అంగీకరించారని ఆయన తెలిపారు. అందరితో మాట్లాడి సమస్య పరిష్కరించి పంపనున్నట్లు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

నాగంబొట్లపాలెం(తాళ్లూరు), న్యూస్‌టుడే: తాళ్లూరు మండలంలోని నాగంబొట్లపాలెం పొలాల్లో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం ఉదయం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బొట్లపాలేనికి చెందిన తమ్మిశెట్టి శివరాజు (21) వ్యక్తిగత కారణాలతో కొన్ని ఇబ్బందులకు గురవుతున్నారు. నాగంబొట్లపాలెంలోని అత్తగారింటిలో పని ఉందని వచ్చిన యువకుడు బుధవారం ఉదయం పొలాల వద్దకు వెళ్లారు. తన ప్యాంటుకు ఉన్న బెల్టు సహాయంతో అక్కడే ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అటుగా వెళ్లిన రైతులు గమనించి వెంటనే మృతుడి బంధువులకు సమాచారం అందించారు. మృతుడి తండ్రి తిరుపతయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై వి.మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై మహేష్

రైలు కిందపడి యువతి ...

కురిచేడు, న్యూస్‌టుడే: మండలంలోని బయ్యవరం గ్రామానికి చెందిన ఆనంచింతల రేక్షిణ (23) గుంటూరు జిల్లాలోని గుండ్లకమ్మ రైల్వే స్టేషన్‌లో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. నరసరావుపేట జీఆర్పీ ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరులో ఎంసీఏ చదువుతున్న రేక్షిణ ఉదయం ఇంటి నుంచి కళాశాలకు వెళ్తున్నానని చెప్పి బయలు దేరిందన్నారు. డోన్ నుంచి గుంటూరు వెళ్లే రైలు గుండ్లకమ్మ స్టేషన్‌లోకి రాగానే రైలు కింద పడిందని రైలు డ్రైవర్ సమాచారం ఇచ్చారని చెప్పారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కుటుంబ కలహాల్లో భర్త ....

దర్శి, న్యూస్‌టుడే: భార్యాభర్తలు గొడవ పడి మనస్తాపంతో భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన దర్శి పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం పొదిలి రోడ్డులోని సాగర్ కాలువ శివారున గొర్లపాటి రమేష్ (30) కుటుంబం నివాసముంటుంది. కుటుంబ వ్యవహారాల్లో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. తట్టుకోలేకపోయిన భర్త రమేష్ ఇంట్లో పైకప్పుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్రహ్మణ్యం చెప్పారు.


ఏడుకొండలరెడ్డి మృతదేహం

నేలబావిలో పడి రైతు మృతి

వేముల(ముండ్లమూరు), న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని వేముల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన భూమా ఏడుకొండలరెడ్డి(45) తన మేనల్లుడు అంజిరెడ్డితో కలిసి నారుమడికి నీరు కట్టేందుకు నేలబావి వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ఏడుకొండలరెడ్డి బావిలో పడిపోయాడు. మేనల్లుడు అంజిరెడ్డి గ్రామంలోకి వెళ్లి బంధువులకు సమాచారం అందించారు. స్థానికులు కొందరు బావిలోకి దిగి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. అంజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై పీటర్ తెలిపారు.

ఆసుపత్రికి యువకుని తరలింపు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు - ఒంగోలు రహదారిలోని రాచర్ల మండలం రంగారెడ్డిపల్లె సమీపాన బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి అపస్మారకస్థితిలో పడి ఉండటాన్ని అటుగా వెళుతున్న గిద్దలూరు ఎస్ఐ కె.మల్లికార్జున గమనించారు. వెంటనే 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. ఆ యువకుడిని గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యచికిత్సలు అందిస్తున్నారు.


అపస్మారకస్థితిలో పడిఉన్న యువకుడు

సిగ్నళ్లు అందనిచోట కొత్త టవర్ల ఏర్పాటు

పొదిలి, న్యూస్‌టుడే: జిల్లాలో బీఎస్ఎన్ఎల్ సిగ్నళ్లు అందనిచోట కొత్త టవర్ల ఏర్పాటుకు సర్వే చేయించి అవసరమైన చర్యలు తీసుకుంటామని బీఎస్ఎన్ఎల్ డీజీఎం శ్రీరామచంద్ర మూర్తి తెలిపారు. పొదిలిలోని సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన వినియోగదారుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. బీఎస్ఎన్ఎల్ సంస్థ ప్రపంచ ఆరోగ్య సంస్థ నియమాల ప్రకారం ఫ్రీక్వెన్సీ ఏర్పాటు చేస్తుందన్నారు. దీనివల్ల ప్రజలకు ఎటువంటి హానీ ఉండదన్నారు. జిల్లాలో ఇప్పటికే 279 2జీ సెల్ టవర్లు, మండలానికో 3జీ సెల్ టవర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దశలవారీగా మరో 34 టవర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పొదిలి పట్టణం, కాటూరివారిపాలెంలో ఇళ్లలోకి సిగ్నళ్లు రావడం లేదని, దీంతో బీఎస్ఎన్ఎల్ సిమ్‌లు వాడుకోలేకపోతున్నామని వినియోగదారులు రామ్మూర్తి, శ్రీరాములు తెలియజేశారు. గొట్లగట్టు, మర్రిపూడి ప్రాంతాల్లోను సమస్య ఉందని వినియోగదారులు చిట్టిబాబు తెలిపారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని డీజీఎం చెప్పారు. ఒంగోలు ఎస్‌డీఈ (మార్కెటింగ్) చలమయ్య... ప్రస్తుత టారిఫ్‌లు, సేవలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. సమావేశంలో గిద్దలూరు ఎస్‌డీఈ శ్రీనివాసరెడ్డి, మార్కాపురం డీఈ వినాయకరావు, పొదిలి ఎస్‌డీఈ మౌలాబేగ్, జేఈ, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.



వినియోగదారుల సమస్యలను తెలుసుకుంటున్న అధికారులు

కాకానిపాలెంలో చోరీ

బంగారం, వెండి, నగదు అపహరణ

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి నగర పంచాయతీ పరిధి కాకానిపాలెంలో బుధవారం ఉదయం ఓ చోరీ సంఘటన వెలుగు చూసింది. ఇందులో ఇంట్లోని బీరువాలో ఉంచిన మూడు సవర్ల బంగారం, ఒకటిన్నర కిలోల వెండి, రూ.15వేల నగదు అపహరించుకుపోయినట్లు యజమాని గోరంట్ల శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్సై ఎ.సుబ్బరాజు అందించిన వివరాలు... ఇంటి యజమాని శ్రీనివాసరావు దంపతులు రెండు వారాల క్రితం హైదరాబాద్ వెళ్లారు. బుధవారం ఉదయం శ్రీనివాసరావు ఒక్కరే అద్దంకి వచ్చారు. ఇంటి ప్రధాన ద్వారం తాళం తీసుకుని లోపలకు ప్రవేశించిన ఆయన ఉత్తరం వైపున కిటికీ ఇనుప చువ్వలు తొలగించి ఉండటాన్ని గమనించారు. లోపల భాగంలో బీరువా కిందపడేసి, వస్తువులు చెల్లాచెదురుగా ఉండటంతో చోరీ జరిగినట్లు అనుమానించారు. అన్ని చోట్ల పరిశీలించారు. బీరువాలోని మూడు సవర్ల బంగారం కమ్మలు, ఒకటిన్నర కిలోల వెండి కంచాలు, గ్లాసులతో పాటు నగదు రూ.15వేలు అపహరణకు గురైనట్లు గుర్తించారు. ఈ మేరకు బంధువుల ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం ఇంటి పరిసరాలను పరిశీలించిన ఎస్సై సుబ్బరాజు వేలిముద్రల నిపుణుల్ని, పోలీసు జాగిలాన్ని రప్పించారు. వేలిముద్ర నిపుణులు కిటికీ ఇనుప చువ్వలపై ఉన్న వేలిముద్రలు సేకరించారు. సంఘటన స్థలంలో పడేసిన వస్తువుల ఆధారంగా జాగిలం ఇంటి పరిసరాల్లోని రెండు గృహాలను పరిశీలించి రేణంగివరం రోడ్డులోకి వచ్చి నిలబడింది. దీంతో ఆగంతకులు అక్కడి నుంచి వాహనాల్లో పరారై ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి దొంగతనం జరిగినట్లుగా కూడా ఆనవాళ్ల మేర అంచనా వేశామని ఎస్సై సుబ్బరాజు తెలిపారు. ఈ గృహంలో దొంగతనం జరిగిన తరువాత మరో ఇంట్లో దొంగతనం చేసేందుకు దొంగలు ప్రయత్నించినట్లుగా భావిస్తున్నామన్నారు. యజమాని శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యజమాని శ్రీనివాసరావును స్థానికులు చెన్నుపాటి వీరాంజనేయులు తదితరులు పరామర్శించారు.


ఇనుప కిటికీ చువ్వలు తొలగించి లోపలకు ప్రవేశించింది ఇక్కడే


ఇంటి యజమాని నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

సీతారాంపురం (మద్దిపాడు), న్యూస్‌టుడే: మందు టైరు పేలి ట్రాలీ ఆటో బోల్తా కొట్టిన ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. బుధవారం తెల్లవారు జామున జాతీయ రహదారిపై సీతారాంపురం దాబా వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... చిలకలూరిపేటకు చెందిన శ్రీనివాసరావు అనే వ్యక్తి ట్రాలీ ఆటోలో అరటి పండ్ల లోడుతో వస్తున్నారు. మద్దిపాడు మండలం సీతారాంపురం వద్దకు రాగానే వాహనం ముందు టైరు పేలి వాహనం బోల్తా పడింది. దీంతో శ్రీనివాసరావుకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. క్షతగాత్రుడిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.


ప్రమాదానికి గురైన ట్రాలీ ఆటో

డివైడర్‌ని ఢీకొన్న లారీ

ఏడుగుండ్లపాడు (మద్దిపాడు), న్యూస్‌టుడే: కంటెయినర్ లారీ డివైడర్‌ను ఢీకొన్న సంఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. బుధవారం తెల్లవారు జామున జాతీయ రహదారిపై ఏడుగుండ్లపాడు వంతెనపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... టంగుటూరుకు చెందిన కృష్ణ అనే వ్యక్తి కంటెయినర్ లారీ తీసుకుని విజయవాడ నుంచి చెన్నై వెళ్తున్నారు. ఏడుగుండ్లపాడు వద్ద నిద్ర మత్తు కారణంగా... రహదారిపై ఉన్న వంతెన డివైడర్‌ను ఢీకొట్టారు. ఈ క్రమంలో వాహనం కొంత మేర లేచి కిందపడింది. దీంతో కృష్ణకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్సై రాజేష్ సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



ప్రమాదానికి గురైన కంటెయినర్ లారీ

మళ్లీ ప్రమాద ఘంటికలు

చీమకుర్తిలో ప్రబలుతున్న డెంగీ జ్వరాలు

పట్టణం, మండలంలో చేయిదాటిన పరిస్థితి

వైద్యుల్లేక సీహెచ్‌సీలో సరిగా అందని సేవలు



రామ్‌నగర్‌లో వ్యర్థాల వద్ద పందుల గుంపు

న్యూస్‌టుడే - చీమకుర్తి

గెలాక్సీపురి చీమకుర్తిలో మళ్లీ ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో పదుల సంఖ్యలో డెంగీ కేసులు నమోదవుతుండడం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. పాటిమీదపాలెం, దేవరపాలెం, బండ్లమూడి తదితర గ్రామాల్లో ఇప్పటికే పరిస్థితి చెయ్యి దాటింది. బుధవారం... డెంగీ లక్షణాలతో పట్టణానికి చెందిన వ్యక్తి మరణించడంతో అంతటా ఆందోళన నెలకొంది. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు... వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నా జ్వరాలు అదుపులోకి రావడం లేదు.

ఒక్కరే వైద్యుడు...

చీమకుర్తి ప్రాంతంలో విస్తరించిన గ్రానైట్ పరిశ్రమలు, క్వారీల కారణంగా ఏటా వివిధ రకాల వ్యాధులు ప్రబలుతూనే ఉన్నాయి. పరిస్థితి ఇంతలా ఉన్నా ఇక్కడ ప్రభుత్వ వైద్య సేవలు సరిగా లేవు. పేరుకు సీహెచ్‌సీ ఉన్నా ప్రస్తుతం ఒక్కరంటే ఒక్కరే వైద్యులు ఉన్నారు. అదీ ఒప్పంద పద్ధతిపై పనిచేస్తుండడం గమనార్హం. గత నెల రోజులుగా వివిధ రకాల జ్వరాలతో పేద రోగులు ఆసుపత్రికి క్యూ కడుతున్నా... ఇక్కడి సేవలు మెరుగు పరిచేందుకు ఉన్నతాధికారులు తీసుకున్న చర్యలు శూన్యం. ఈ నేపథ్యంలో సరైన సేవలందక చాలా మంది ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. అక్కడ వేలకు వేలు ఖర్చు చేయలేక పేదలు ఇబ్బంది పడుతున్నారు. బుధవారం 150 మందికి పైగా రోగులు చీమకుర్తి వైద్యశాలకు రాగా... ఒక్క వైద్యుడే సేవలందించాల్సి వచ్చింది.

గతంలో చీమకుర్తి ప్రాంతం మలేరియా జ్వరాలకు చిరునామాగా ఉండేది. కొన్ని ప్రత్యేక చర్యల అనంతరం గత కొన్నేళ్లుగా పరిస్థితి అదుపులోకి వచ్చింది. తాజాగా ప్రబలుతున్న వివిధ రకాల జ్వరాలు... నాటి పరిస్థితిని మళ్లీ గుర్తుకు తెస్తున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో సాగి వ్యాధుల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

సమస్యకు మూలమిది...

నగర పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య సరిగా లేని ప్రాంతాలను బ్లాక్‌స్పాట్‌లుగా గుర్తించి శుభ్రం చేస్తున్నా... ఇళ్ల మధ్య ఖాళీ ప్రాంతాలోల భారీగా పెరిగిన పిచ్చి మొక్కలు, పోగవుతున్న వ్యర్థాలతో ఆయా ప్రాంతాల్లో దోమల తీవ్రత అధికంగా ఉంటోంది. సంబంధిత యజమానులే వ్యర్థాలను తొలగించుకునే దిశగా చర్యలు చేపడతామని నగర పంచాయతీ వారు గతంలో చెప్పినా ఆ దిశగా చర్యలు చేపట్టలేదు.

పట్టణంలో 400కి పైగా పందులు వీరవిహారం చేస్తున్నాయి. వీధులు, ఇళ్ల నడుమ యథేచ్ఛగా తిరుగుతున్నాయి. వ్యర్థాలు, మురుగు కుంటల వద్ద చేరి అక్కడి పరిస్థితిని మరింత దిగజారుస్తున్నాయి. పట్టణానికి దూరంగా వీటిని తరలిస్తామని ఏడాదిన్నర కాలంగా చెబుతున్నా... నిర్దిష్ట చర్యలు మాత్రం తీసుకోలేదు.

పనులు నిలిపేసిన గ్రానైట్ క్వారీ గుంతలను తిరిగి పూడ్చకపోవడంతో... ఆ గుంతల్లో నీరు నిలిచి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా దోమల లార్వా నివారణకు కొన్ని చర్యలు చేపడుతున్నా... ముందస్తు జాగ్రత్తలు చేపట్టకపోవడం సమస్యకు ఓ కారణంగా మారింది.

మండలంలోని పాటిమీదపాలెం, బండ్లమూడి, దేవరపాలెం, నాయుడుపాలెం, మర్రిచెట్లపాలెం, మంచికలపాడు తదితర గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితి అధ్వానంగా ఉంది. జ్వరాలు ప్రబలాక కొన్ని చర్యలు చేపడుతున్నా పెద్దగా ఫలితం ఇవ్వడం లేదు.



చెట్ల మధ్యలో నిలిచిన మురుగు

డెంగీ లక్షణాలతో ఒకరి మృతి

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తిలో నివాసముంటున్న కె.వి.పాలేనికి చెందిన పమిడి శివ (40) డెంగీ లక్షణాలతో బుధవారం మృతి చెందారు. తన బావమరిదితో కలిసి ఆర్ఎల్‌పురం పంచాయతీలో గ్రానైట్ పరిశ్రమ నిర్వహిస్తున్న ఆయన ఈ నెల 25 నుంచి జ్వరంతో బాధపడుతున్నారు. తీవ్రత ఎక్కువ కావడంతో మంగళవారం ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. ప్లేట్‌లెట్లు ఒక్కసారిగా పడిపోవడంతో బుధవారం ఉదయం మృతి చెందారు.

ఇదీ తీవ్రత...

ఏలూరివారిపాలెంలో కొద్ది రోజుల క్రితం బి.కోటేశ్వరరావు అనే వ్యక్తి డెంగీ లక్షణాలతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పాటిమీపాదపాలెం గత నెల రోజులుగా జ్వరంతో మంచం పట్టింది. గ్రామంలో ప్రతి కుటుంబంలో జ్వర పీడితులు ఉన్నారు. వైద్య ఆరోగ్య శాఖ వారి లెక్కల ప్రకారమే 13 డెంగీ కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నా... ఇప్పటికీ సమస్య అదుపులోకి రాలేదు.

దేవరపాలెంలో ఇప్పటి వరకు రెండు డెంగీ కేసులు నమోదయ్యాయి. మరో ఇద్దరికి ఆ లక్షణాలతో బాధపడుతున్నారు.

బండ్లమూడి, నాయుడుపాలెం, మర్రిచెట్లపాలెం, మంచికలపాడు తదితర గ్రామాల్లోనూ విష జ్వరాలు విజృంభిస్తున్నాయి.

చీమకుర్తి నగర పంచాయతీ పరిధిలో వైద్య ఆరోగ్య శాఖ వారి లెక్కల ప్రకారం ఆగస్టు నెలలో రెండు మలేరియా కేసులు నమోదయ్యాయి. గన్యా, ఇతర జ్వరాలతో పదుల సంఖ్యలో బాధపడుతున్నారు.

ప్రత్యేక బృందంతో అధ్యయనం...



పట్టణంలో డెంగీ మృతి విషయమై పూర్తి సమాచారం అందాల్సి ఉంది. పాటిమీదపాలెంలో గత నెల రోజులగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నాం. తీవ్రత ఎక్కువగా ఉన్న గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నా... పరిస్థితి అదుపులోకి రావడం లేదు. ఈ విషయమై ప్రత్యేక బృందాలతో అధ్యయనం చేసేందుకు ఉన్నతాధికారులు ఆలోచన చేస్తున్నారు.

– డాక్టర్ మాధవీలత, డిప్యూటీ డీఎంహెచ్‌వో

బత్తాయి రైతుకు భరోసా ఏదీ..?


తక్కువ ధరకు కొంటూ దళారుల దోపిడీ

అప్పుల ఊబిలోకి రైతన్నలు

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి ప్రాంతమంటే బత్తాయి తోటలకు ప్రసిద్ధి. అయితే ఈ ప్రాంతంలో ఏడేళ్లుగా సరిపడా వర్షాలు లేక చెట్లు ఎండిపోయాయి. ఒకవేళ కాపు ఉన్నా గిట్టుబాటు ధర లేక నానా అగచాట్లు పడుతున్నారు. గత ఏడాది మాదిరిగా ప్రస్తుతం బత్తాయి రైతు పరిస్థితి దయనీయంగా మారిపోయంది. దిగుబడి వచ్చిన మార్కెట్లో ధర ఉన్నా దళారి మాటల్లో పడి రైతులు నిలువునా మునిగిపోతున్నారు.

మార్కెట్ ధర దక్కేదెన్నడు?

కనిగిరి వ్యవసాయ సబ్ డివిజన్‌లో 10 వేల ఎకరాల్లో బత్తాయి తోటలను సాగు చేస్తున్నారు. తోటల్లో బోర్లు వేసినా నీరు పడక ఉన్న చెట్లు ఎండిపోవడం రైతులను ఏడేళ్లుగా కుంగదీస్తోంది. చాలామంది రైతులు బత్తాయి చెట్లను కాపాడుకోలేక నరికి వేసి వంటచెరకుగా విక్రయిస్తున్నారు. ఇదంతా ఒక ఎత్తు అయితే మార్కెట్‌లో సరైన ధర లేకపోవడంతో ఇదే అదనుగా దళారుల హవా ఎక్కువైంది. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. రైతులు నేరుగా మార్కెట్‌లో కాయలను విక్రయించుకుంటే లాభం సమకూరుతుంది. అయితే పండించిన పంటను నిల్వ చేసుకునే పరిస్థితి లేకపోవడంతో.. చెట్టు మీద ఉంటే కుళ్లిపోతాయేమోనని అనుమానంతో చాలా మంది కాయలు చెట్టుపై ఉండగానే అమ్ముకుంటున్నారు. వాస్తవంగా మార్కెట్‌లో ధర అధికంగా ఉన్నా దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను మోసగిస్తున్నారు. అదే మార్కెట్ సౌకర్యం ఉంటే నేరుగా మార్కెట్‌లోనే విక్రయించి మంచి ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుంది.



చెట్టు మీద కోయడం ఆలస్యమైతే ఇలా పురుగు పడుతున్నాయి

టన్ను రూ.6 వేల వరకు నష్టం

ప్రస్తుతం బత్తాయి కాపును కోస్తున్నారు. వాస్తవంగా బత్తాయి కాపు ఈ సీజనల్‌లో రైతులకు రూ.20 వేలకు టన్ను ధర పలికితేనే ఆదాయం. కానీ అలా జరగడం లేదు. మార్కెట్‌లో ధర లేదంటూ తాము ఇచ్చిన ధరే తీసుకోవాలని కేవలం టన్ను రూ.14 వేలకే కొనుగోలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఇందులో కూడా మంచి కాయలు అయితేనే రూ.14 వేలు.. లేకుంటే అంతధర కూడా ఇవ్వమని దళారులు తెగేసి చెబుతున్నారు. తప్పని పరిస్థితుల్లో రైతులు పండ్లను విక్రయించేస్తున్నారు. అదే కనిగిరిలో నిల్వ చేసుకునేలా మార్కెట్ ఉంటే ఎంతో సౌకర్యవంతంగా ఉండేది. కానీ ఆ పరిస్థితులు లేవు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు ధర రాక వచ్చినంతకు విక్రయించి నష్టపోతున్నారు. ప్రభుత్వం స్పందించి నిమ్మకాయల మాదిరిగా బత్తాయిలను రైతుల నుంచి కొనుగోలు చేసి ఆదుకోవాలని పీసీపల్లి, పామూరు, కనిగిరి, సీఎస్‌పురం, వెలిగండ్ల రైతులు కోరుతున్నారు.



బత్తాయి కాయలను కోస్తున్న కూలీ




మంచి నాణ్యత ఉన్న కాయలు

జీవితంలో వైఫల్యాలు భాగమని గ్రహించేవారు వాటినుంచి గుణపాఠాలు నేర్చుకోవచ్చు

మంచి మాటలు

స్వేచ్ఛకు హద్దులు లేకపోవచ్చు. కానీ ఆంక్షలు మాత్రం ఉంటాయి



బ్యాడ్మింటన్ యవనిక నవ్యాంధ్ర నవ వేదిక

అద్భుత ఇండోర్ స్టేడియాలు
మెరుగైన రవాణా వసతులు



కారంచేడు ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్

దేశ క్రీడా రంగానికి బ్యాడ్మింటన్ కొత్త ఊపిరులూదుతోంది. అంతర్జాతీయ క్రీడా యవనికపై కొత్త మెరుపులు మెరిపిస్తోంది. ఇండోనేషియా.. చైనాలకు సరికొత్త సవాళ్లను విసురుతూ పతక కాంతులీనుతోంది. ఒకపుడు ప్రకాష్‌పదుకోనే, గోపీచంద్ .. ప్రస్తుత తరంలో సింధూ, సైనా నెహ్వాల్, శ్రీకాంత్‌లు దేశ ఖ్యాతిని రెపరెపలాడిస్తున్నారు. మొన్నటి వరకూ ఉమ్మడి రాష్ట్రంలో హైదారాబాద్ ఈ క్రీడకు పెద్ద దిక్కుగా ఉండగా .. నవ్యాంధ్రకు చీరాల భవిష్యత్ ఆశా కిరణంలా మారుతోంది. బ్యాడ్మింటన్ దిగ్గజాలు ఈ ప్రాంతం వారు కావడం దీనికి కారణం.

– న్యూస్‌టుడే, చీరాల క్రీడావిభాగం

బ్యాడ్మింటన్ కాంతులీనడానికి వెన్నుదన్నుగా నిలిచిన పున్నయ్య చౌదరి, గోపీచంద్‌ల చొరవ ..బ్యాడ్మింటన్ అసోసియేషన్, స్థానిక క్రీడా ప్రేమికుల ప్రోత్సాహంతో చీరాల ఈ క్రీడకు చిరునామాగా మారుతోంది. ప్రస్తుత యువతరం క్రికెట్‌లా దీనిపై ఎంతో ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. ఈ క్రీడా మార్గదర్శకులకు చీరాల ప్రాంతంతో అనుబంధం ఉండడంతో ప్రభుత్వ ప్రోత్సాహంతో ఇక్కడ ఆధునిక క్రీడా వసతులు సమకూరాయి.

భాగ్యనగరికి ప్రత్యామ్నాయంగా...

మనదేశంలో బ్యాడ్మింటన్ శిక్షణకు ప్రధాన కేంద్రంగా హైదరాబాద్ గుర్తింపు పొందింది. అక్కడ అన్ని వసతులతో కూడిన స్టేడియంలు అందుబాటులో ఉన్నాయి. గోపీచంద్ అకాడమీ అంతర్జాతీయ గుర్తింపు పొందింది. ఉమ్మడి రాష్ట్రంలో మనకు ఇది ప్రధానంగా ఉండేది. అయితే రాష్ట్ర విభజన తరువాత హైదరాబాద్ తెలంగాణాకు వెళ్లడంతో నవ్యాంధ్రలో సరైన వసతులున్న స్టేడియాలు, మంచి రవాణా సదుపాయాలున్న ప్రాంతం కరువైంది. ఈ పరిస్థితిలో మన రాష్ట్రంలో బ్యాడ్మింటన్ శిక్షణకు ప్రత్యేక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు ఈ క్రీడ అసోసియేషన్ పెద్దలు నిర్ణయించారు. ముఖ్యంగా ఈ క్రీడకు పెద్దదిక్కుగా ఉన్న పున్నయ్యచౌదరి దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో వీరికి చీరాల ప్రాంతం కనిపించింది. రాజధానికి దగ్గరగా ఉండటం .. ఇటు రైలు, బస్సు రవాణా సౌకర్యాలు ఉండడం ఈ ప్రాంతానికి అనుకూలంగా మారింది. తుణుకు వంటి ప్రాంతంలో వసతులున్నా రాజధానికి దూరంగా ఉండడం కొంత ప్రతికూలంగా ఉంది.

విదేశాలను స్ఫూర్తిగా తీసుకుని ..

బ్యాడ్మింటన్‌ను ఇండోనేషియా, ఆ తరువాత కాలంలో చైనా శాసించగా, చైనీస్‌తైపే తరువాత డెన్మార్క్, జపాన్ దేశాలు కూడా అడపాదడపా తమ శక్తిని చాటుతున్నాయి. ఆ దేశాలు ఈ క్రీడలో అంతటి గుర్తింపు పొందటానికి ప్రధాన కారణం చిన్న నాటి నుంచి వారికి మంచి శిక్షణ లభించడమే! ఈ నేపథ్యంలో చీరాలలో కూడా తరచూ పోటీలు నిర్వహిస్తున్నారు.



చీరాలలోని చెక్క కోర్టులు

నాణ్యమైన స్టేడియాలు అందుబాటులో..

ప్రస్తుతం చీరాలలో రోటరీ ఇండోర్ స్టేడియంతోపాటు కొత్తపేటలో రావి సుబ్బారాయుడు స్టేడియం, వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల, ఐఎల్‌టీడీ, చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో నాణ్యమైన ఇండోర్ స్టేడియాలు అందుబాటులో ఉన్నాయి. పక్కనే ఉన్న కారంచేడులో మరో స్టేడియంలో చెక్కకోర్టులు అందుబాటులో ఉన్నాయి. అదేవిధంగా ఇంకొల్లులో ఒక స్టేడియం ఉంది. వీటితోపాటు చీమకుర్తిలో ఒకటి, ఒంగోలులో రెండు స్టేడియాలు ఉండడం విశేషం. చీరాలలోనే మరో మూడు మాములు కోర్టులు, వేటపాలెంలో ఒకటి ఉన్నాయి. వీటిలో ప్రతిరోజు అనేక మంది శిక్షణ పొందుతున్నారు.

నలభై ఏళ్ల క్రితమే మెగా టోర్నీలు

చీరాలలో 1974లో మొదటి రాష్ట్ర స్థాయి టోర్నీ నిర్వహించారు. ఆ తరువాత అనేక ప్రతిష్టాత్మక పోటీలు జరిగాయి. ప్రస్తుతం అనేక మెగాటోర్నీలు ఇక్కడ జరుగుతున్నాయి. 2012లో దక్షిణ భారత స్థాయి పోటీలు, తరువాత అఖిల భారత స్థాయిలో అంపైర్లకు శిక్షణ, శిక్షకులకు సంబంధించిన ట్రైనింగ్ వంటి కార్యక్రమాలు జరిగాయి. గతంలో పలుమార్లు రాష్ట్రస్థాయి టోర్నీలు కూడా ఇక్కడ నిర్వహించారు. రెండు నెలల క్రితం రాష్ట్ర స్థాయి మెగా టోర్నీ ఇక్కడ నిర్వహించారు. పక్కనే ఉన్న కారంచేడులో, ఇంకొల్లులో అనేక జిల్లాస్థాయి పోటీలు జరుగుతున్నాయి.




రోటరీ ఇండోర్ స్టేడియం

కిదాంబి మొదలు .. సాయి ప్రణీత్

చీరాలలో జరుగుతున్న టోర్నీలు క్రీడాకారులకు వేదికగా మారుతున్నాయి. ఇక్కడ పోటీలలో పాల్గొన్న కిదాంబి శ్రీకాంత్ నేడు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్నాడు. అదేవిధంగా సాయిప్రణీత్, మేఘన, సిక్కిరెడ్డి అంతర్జాతీయస్థాయికి ఎదిగారు. వీరందరికీ చీరాలే స్ఫూర్తినిచ్చింది. వారి విజయాలకు ఇక్కడే బీజం పడింది. వీరితోపాటు నల్లూరి జయశ్రీ ఇటీవల టర్కీలో జరిగిన డెఫిలింపిక్స్‌లో భారత్ తరపున పాల్గొని ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చింది.

బ్యాడ్మింటన్‌కు కేంద్రంగా మారుస్తాం



బ్యాడ్మింటన్‌కు సంబంధించిన అన్ని హంగులు చీరాలలో ఉన్నాయి. నాణ్యమైన కోర్టులు, రవాణా సదుపాయం, రాజధానికి దగ్గర ఉండటం ఇవన్నీ కలిసి వచ్చే అంశాలు. ఇక్కడ బ్యాడ్మింటన్‌ను అభివృద్ధి చేయటానికి నావంతు కృషిచేస్తున్నా. ఇప్పటికే చీరాలలో అనేక టోర్నీలు నిర్వహించాం. కారంచేడు, ఇంకొల్లుతోపాటు త్వరలో మార్టూరులో కూడా ఇండోర్‌స్టేడియం ఏర్పాటు చేయబోతున్నాం. అదేవిధంగా చిన్నగంజాంలో కూడా మంచి అవకాశం ఉంది. భవిష్యత్‌లో చీరాల కేంద్రంగా బ్యాడ్మింటన్ అభివృద్ధి చెందుతుంది. ఇందుకు ప్రణాళికలు తయారుచేస్తున్నాం.

– పున్నయ్యచౌదరి, బాయ్ కార్యదర్శి

గోపీచంద్ అకాడమీ ఏర్పాటు ఎన్నడో ?

బ్యాడ్మింటన్‌కు చీరాల ప్రాంతంలో ఎంతో గుర్తింపు ఉన్నా .. ప్రతిష్టాత్మక పోటీలు నిర్వహించినా .. భవిష్యత్‌లో ఈ ప్రాంతం బ్యాడ్మింటన్ హబ్‌గా పేరు తెచ్చుకోవాలంటే మాత్రం ప్రజాప్రతినిధుల చొరవ ఎంతో అవసరం. చీరాల లేదా ఇంకొల్లులో గోపీచంద్ అకాడమీని ఏర్పాటు చేస్తామని గతంలో ప్రకటించారు. కానీ ఇంతవరకూ దీనిపై స్పష్టత రాలేదు. అదేవిధంగా చీరాలలో శాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని భావించిన బ్యాడ్మింటన్ అకాడమీ వేరే ప్రాంతానికి తరలిపోయింది. ఇప్పటికైనా బ్యాడ్మింటన్ అసోసియేషన్‌తోపాటు ప్రజాప్రతినిధులు స్పందించి దీనిపై పోరాడితే భవిష్యత్తులో నవ్యాంధ్రకు చీరాల ప్రాంతం కేంద్ర బిందువుగా మారుతుంది.

వనితా వికాసం

విభిన్న రంగాల్లో ముందడుగు



మార్టూరులోని అన్న సంజీవని దుకాణం

మార్టూరు, – న్యూస్‌టుడే

గ్రామీణులకు తక్కువ ధరలో నాణ్యమైన ఔషధాలు అందించేందుకు అతివలు ముందుకొచ్చారు. డీఆర్‌డీఏ సౌజన్యంతో స్థానిక వెలుగు మహిళలు అన్న సంజీవని మందుల దుకాణాన్ని ఏర్పాటుచేశారు. మార్టూరు నాగరాజుపల్లి కూడలిలో గ్రామైక్యసంఘ మహిళలు రూ. 3 లక్షల రుణాన్ని తీసుకుని ఈ దుకాణం ఏర్పాటుచేశారు. ఇది ఇక్కడివారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంది. దుకాణంలో 601 రకాల ఔషధాలు అందుబాటులో ఉన్నాయి. మధుమేహం, రక్తపోటు, ఇతర రుగ్మతలకు సంబంధించిన ఔషధాలు నాలుగోవంతు ధరకే లభిస్తున్నాయని రోగులు సంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.



గ్రామైక్య సంఘ మహిళలు

ప్రభుత్వ చేయూతతో ఆ వనితలు విభిన్న రంగాల్లో రాణిస్తున్నారు. ఇటు జనరిక్ మందుల దుకాణాలు .. పాల డెయిరీలు నెలకొల్పి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. మార్టూరు మండల గ్రామైక్య సంఘం నేతృత్వంలో నిర్వహిస్తున్న జనరిక్ ఔషధ దుకాణంతో గ్రామీణులకు ఎంతో ప్రయోజనం చేకూరుతోంది. అదేవిధంగా కోలలపూడి, తాటివారిపాలెం, ద్రోణాదుల గ్రామాల్లో పాడి పరిశ్రమతో ముందుకు సాగుతున్నారు.

మంచి ఉపాధి పొందా – అనూష, అన్న సంజీవిని మందుల దుకాణం, మార్టూరు



ప్రభుత్వం, గ్రామైక్యసంఘ సభ్యుల నేతృత్వంలో ఏర్పాటుచేసిన ఔషధ దుకాణం ద్వారా పలువురికి జీవనోపాధి లభించింది. గ్రామైక్య సంఘానికి ఖర్చులన్నీ పోనూ నెలకు రూ. 20 వేల వరకూ ఆదాయం లభిస్తోంది. అంతేకాక ఒకరు కంప్యూటర్ ఆపరేటర్‌గా, మరొకరు ఫార్మాసిస్ట్‌గా పనిచేస్తూ నెలకు చెరో పదివేల రూపాయలు ఆర్జిస్తున్నాం.

గతంలో నెలకు రూ. 1500 ఖర్చయ్యేవి

మాది నాగరాజుపల్లి. పేద కుటుంబానికి చెందిన నాకు ప్రతినెలా మధుమేహం, బీపీ, ఇతర ఉదర సంబంధ వ్యాధుల మందుల కొనుగోలుకు పదిహేను వందల రూపాయలు ఖర్చయ్యేవి. ఆ మందులన్నీ కేవలం రూ. 350కే నేడు దక్కుతున్నాయి. – శీలం శివయ్య, నాగరాజుపల్లి

కుటుంబానికి చుక్కాని



తాటివారిపాలెంలో లబ్ధిదారులు

మండలంలోని కోలలపూడి, తాటివారిపాలెం, ద్రోణాదుల తదితర గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ డ్వాక్రా మహిళలకు డీఆర్‌డీఏ ద్వారా రాయితీపై మేలుజాతి గేదెలను అందజేశారు. ఒక్కోదానికి రూ. 45 వేలు రాయితీని వెలుగు శాఖ భరించగా, మిగిలిన రూ. 15 వేల నుంచి 25 వేల రుణాన్ని డ్వాక్రా మహిళలే సమకూర్చుకుని విలువైన గేదెలను కొనుగోలు చేశారు. నిత్యం వాటి నుంచి పాలను సేకరించి అమ్మకాల ద్వారా కుటుంబాలకు జీవనాధారంగా నిలిచారు.

కుటుంబం గట్టెక్కింది



ప్రభుత్వం వారు వెలుగు ద్వారా పాడి పరిశ్రమ ఉన్నతికి రాయితీపై మేలుజాతి గేదెలను అందించారు. నిత్యం పాల అమ్మకాలతో రాబడి పెరిగింది. కుటుంబ పోషణకు ఈ పథకం ఆధారంగా నిలిచింది. ఇందుకు ప్రభుత్వం రూ. 45 వేలు రాయితీగా ఇచ్చింది. మా వాటాధనంతో రూ. 70 వేల గేదెలను ఇతరప్రాంతాల్లో కొనుగోలుచేసి పాల అమ్మకాలతో మెరుగైన జీవనం సాగిస్తున్నాం.

– పాలపర్తి అంజమ్మ, ద్రోణాదుల



నోరు తడపగ... నీరు వెదుకుతూ...

సమృద్ధిగా నీరుండే జలాశయం ఇలా వట్టిపోయింది. చుక్క నీటి కోసం మూగజీవాలకు కష్టాలు తప్పడంలేదు. ప్రాజెక్టు సమీపంలో ఉన్న కొద్దిపాటి నీటి కోసం ఇలా బారు తీరాయి. నీటి ఎద్దడికి అద్దం పడుతున్న ఈ చిత్రం లింగసముద్రం మండలంలోని రాళ్లపాడు జలాశయం వద్దది. ఇక్కడి గ్రామాల్లో దీనస్థితికి ఈ చిత్రమే నిదర్శనం.

–ఫొటో: వై.వి.సత్యనారాయణ



ప్రభుత్వ వైద్యం అంటేనే మొన్నటివరకూ బెంబేలెత్తే పరిస్థితి. వ్యాధుల సంగతి అటుంచి .. కొత్త జబ్బులు రాకుంటే అదే పదివేలు ! ఇదీ సగటు బాధితుల అభిప్రాయం. ఇప్పుడు దీనికి పూర్తి భిన్నమైన వాతావరణం .. ఆధునిక వైద్యం ..సీటీ స్కాన్, డయాలసిస్ సౌకర్యం.. ఇలా ఎన్నో సౌకర్యాలు. రోగికి అన్నీ కార్పొరేట్ వసతులే ! చీరాలలో ప్రభుత్వ వైద్యశాలలో ఆధునిక వైద్యం దరి చేరింది. ఎన్టీఆర్ వైద్యసేవలతో రోగులకు సాంత్వన చేకూరుతోంది.

– న్యూస్‌టుడే, చీరాల పట్టణం

సర్కారు వైద్యం అదుర్స్

ఎన్టీఆర్ వైద్యంతో ఆధునిక చికిత్సలు

అందుబాటులో 44 రకాల పరీక్షలు ప్రతి రోగికి అనంత ప్రయోజనం

రోగికి సరైన వైద్యం అందాలంటే ముందుగా ఆధునిక పరీక్షలు చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఈ పరీక్షల నివేదిక వచ్చిన తరువాతే నాణ్యమైన వైద్యం అందించే అవకాశం ఉంటుంది. గతంలో ఇలాంటి పరీక్షలు చేయించాలంటే ఎవరైనా సరే ప్రైవేటు రక్తపరీక్ష కేంద్రాలకు వెళ్లాల్సిందే. ఇక ఈ బాధ చీరాలవాసులకు తప్పింది. ఇవన్నీ ప్రభుత్వ వైద్యశాలలోనే ఉచితంగా అందజేస్తున్నారు. ఎన్టీఆర్ వైద్యసేవల పేరిట రక్తపరీక్షలు, సిటీస్కాన్, డయాలసిస్ సేవలను ఏర్పాటుచేశారు. చీరాల ప్రభుత్వ వైద్యశాలలో ఈ మూడు రకాల వైద్యసేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో వందలాదిమంది లబ్ధి పొందుతున్నారు.





రక్త పరీక్షలు చేయించుకునేందుకు బారులు తీరిన రోగులు



పరీక్షలన్నీ ఉచితమే...

ఎన్టీఆర్ వైద్యసేవల పేరిట ఇక్కడ ఆధునిక వైద్యం అందజేస్తున్నారు. ఇందులో 44 రకాల వైద్య పరీక్షలు చేస్తారు. ముఖ్యంగా థైరాయిడ్, మలేరియా, మధుమేహం, డెంగీ ప్లేట్‌లెట్స్, కొలెస్ట్రాల్, బ్లడ్, యూరిన్ కల్చర్ టెస్టులు, ఎముకల సాంద్రత తదితరమైనవి అందుబాటులో ఉన్నాయి. మొన్నటి జులై 31వరకు 32,668 మంది రోగులు ఈ సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ప్రతిరోజు వందమందికి పైగా రోగులు ఈ పరీక్షలను చేయించుకుని మందులను తీసుకుంటున్నారు. బయట ఈ పరీక్షలు చేయించుకోవాలంటే వేలల్లో ఖర్చుచేయాల్సి ఉంటుంది.

సీటీ స్కాన్‌తో రూ.వేలల్లో ప్రయోజనం

గతేడాది మే నెలలో చీరాల ప్రభుత్వ వైద్యశాలలో సిటీస్కాన్‌ను ప్రారంభించారు. ఈ సిటీ స్కాన్ కేంద్రంలో తల, కడుపు, ఛాతీ, ఊపిరితిత్తులు, నడుము, తదితర శరీర భాగాల్లో స్కాన్ తీస్తారు. స్కాన్ తీసేముందు అవసరమైన వారికి సూది మందు ఇస్తారు. జులై 31వరకు 4,302 మంది దీన్ని సద్వినియోగం చేసుకున్నారు. బయట అయితే రూ. 2000 నుంచి 5వేల వరకు ఈ స్కాన్‌కు నగదు చెల్లించాల్సి ఉంటుంది. చీరాల ప్రభుత్వ వైద్యశాలలో ఇంతటి ఖర్చుతో ఇక్కడ ఏర్పాటు చేయటంతో రోగులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



చీరాల ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ విభాగం



మూత్రపిండాలకు అండ

కిడ్నీ చెడిపోయిన వారికి రక్తం శుద్ధిచేసే ప్రక్రియ డయాలసిస్. గతేడాది అక్టోబర్ 31న ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ఈ కేంద్రాన్ని చీరాల ప్రభుత్వ వైద్యశాలలో ప్రారంభించారు. ఇక్కడ ప్రతి రోజు 10 నుంచి 15 మంది వరకు రోగులు ఈ సేవలను ఉపయోగించుకుంటున్నారు. అన్ని వసతులతో ఏసీ, అధునాతన వైద్య పరికరాలు టీవీ అందుబాటులో ఉన్నాయి. కేంద్రంలో రోగులు తరచూ ఇక్కడకు వచ్చి రక్తాన్ని శుద్ధి చేసుకుని తమ జీవితకాలాన్ని పెంపొందించుకుంటున్నారు. గతంలో ఒంగోలు, గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు వెళ్లి ఈ సేవలను చేయించుకునేవారు. ఒక్కో డయాలసిస్ సెషన్‌కు రూ. 1500 లతోపాటు ప్రయాణ ఖర్చులు అదనంగా అయ్యేవని రోగులు చెబుతున్నారు. జులై 31 వరకు 62 మంది రోగులకు 3391 సెషన్‌లు చేసినట్లు సిబ్బంది తెలిపారు.


మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నాం



చీరాల ప్రభుత్వ వైద్యశాలలో రోజురోజుకూ మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నాం. గతంలో సుమారు 300 ఓపీ ఉండేది. ఇప్పుడు ఎన్టీఆర్ వైద్యం పేరిట సిటీ స్కాన్, రక్తపరీక్షలు, డయాలసిస్ వంటివి అందుబాటులోకి రావటంతో రోగుల సంఖ్య 400 నుంచి 500 వరకూ పెరిగింది. రోగులు అపోహలు వీడి ప్రభుత్వ వైద్యశాలకు వస్తే మంచి ఫలితం ఉంటుంది. – **తిరుపాల్, ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్, చీరాల ప్రభుత్వ వైద్యశాల**



జీవితం అంటేనే
పోరాటం, అది ఎప్పుడూ
ధర్మం వైపునే ఉండాలి
– గౌతమ బుద్ధుడు



వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకెనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?



పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

మరి పేరేంటీ? ఊరేంటీ?

ఈ అబ్బాయి పేరు అడమ్ అవిన్. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్‌డేల్.

అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్ టెలివిజన్ నెట్‌వర్క్'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్... పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టెడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు.

ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌ల్లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?

అడమ్ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్-డాగ్ వజ్ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

మరి మనం చూడలేమా?

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, సామ్‌సంగ్ స్మార్ట్ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

Quip = ఎగతాళి
మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!



బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశావెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!

– *డి. శ్రీలత, హైదరాబాద్*

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!

– *మా.శ్రీ. రాజు, పాల్వంచ*


చిలిపి ప్రశ్న


తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?


– *ఆర్. శ్యామల, హైదరాబాద్*

కవలలేరి?










సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2


రాయగలరా?




ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

ఆధారాలు:
1. హంస 2. కోతి
3. ఎలుక 4. పాము
5. గుడ్లగూబ 6. గాడిద

దారేది?






ప్రశ్న: హరికేన్, టైఫూన్, సైక్లోన్, తుపాన్‌ల మధ్య తేడాలేమైనా ఉన్నాయా?
– *టి. రజని, దేవరపల్లి*

హరికేన్, తుపాన్‌ల మధ్య తేడాలేంటి?

జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరిత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

– *ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)*

సుడోకు:



జవాబులు: **రాయగలరా:** 1.Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey దాగిన పదం: Season **కవలలేరి:** a, c **చిలిపిప్రశ్న:** అసలు కోడి పుంజు గుడ్డే పెట్టదుగా!

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

మచిలీపట్నంలో సెప్టెంబరు 17న డైవర్సీ/విడో/ విడోవర్ వధూవరుల వివాహ పరిచయ వేదిక



డైవర్సీ/విడో/విడోవర్ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లి పందిరి.నెట్ మచిలీపట్నంలో సెప్టెంబరు 17న పరిచయ వేదిక నిర్వహిస్తోంది.
వేదిక : హోటల్ ఆర్.కె. ప్యారడైజ్, బస్టాండ్ ఎదురుగా, మచిలీపట్నం.
వధువు/వరుడు, వారి ఇష్టాయిష్టాల పరిచయం.
వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.
ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నెంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.
ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ. 2500 విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.
పరిచయ వేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.
రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం.
రుసుము రూ. 1900.
రిజిస్ట్రేషన్ కోసం వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి. ప్రూఫ్ (ఆధార్ కార్డు/పాస్‌పోర్టు/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డు) తీసుకు రావాలి.
ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేదీ : 07-09-2017.
మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు 40-5/6-8/1, ఇబ్రాయిల్ పేట, 1వ లైను, పి అండ్ టి క్వార్టర్స్ ఎదురుగా, విజయవాడ. ఫోన్స్ : 9100058128, 8008003509, 0866-2494979, గుంటూరు : 9100058125, 8008551137, కాకినాడ : 8008550135, భీమవరం : 8008550136, తాడేపల్లిగూడెం : 8008551136, ఏలూరు : 7995002796, ఒంగోలు : 8008550216, రాజమహేంద్రవరం : 8008551135.
వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్ ఫోటో తప్పక వెంట తీసుకు రావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరు వారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.
రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupelli-pandiri.net

రైతుల ఉత్పాదకత పెంపే లక్ష్యం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులకు పంట ఉత్పాదకత పెంపే లక్ష్యంగా పని చేయాలని వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు మురళీకృష్ణ ఎంపీఈవోలకు సూచించారు. ఒంగోలు భాగ్యనగర్‌లోని వెలుగు శిక్షణా కేంద్రంలో ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలోని మండలాల ఎంపీఈవోలకు పంటల సాగు - నూతన పద్ధతులపై రెండో రోజు బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండటంతోపాటు, అన్ని రకాల పంటలు, ఎరువులు, పురుగు మందుల వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా రసాయన ఎరువులు వినియోగం తగ్గించేలా చైతన్యవంతం చేయాలని సూచించారు. భూసార పరీక్ష ఆధారంగానే ఎరువులు అందిస్తున్న నేపథ్యంలో మట్టి నమూనాల సేకరణలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో వ్యవసాయశాఖ ఏడీఏ సుభాషిణి, వివిధ మండలాల ఏవోలు వేణుగోపాల్ యుగంధర్‌రెడ్డి, వెంకటరావు, గోపి, స్వర్ణలత పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ జేడీ మురళీకృష్ణ

చెన్నుపల్లిల్లో కొండ చిలువ అలజడి

చెన్నుపల్లి (బల్లికురవ), న్యూస్‌టుడే: చెన్నుపల్లి గ్రామంలోకి బుధవారం సాయంత్రం ఓ కొండచిలువ చొరబడింది. బల్లికురవ కొమ్మాలపాడు రహదారి అంచున ఉన్న చిల్లచెట్లల్లో మాటు వేసింది. దీంతో గడిచిన నెల రోజుల్లో గ్రామంలోకి వచ్చిన కొండ చిలువల సంఖ్య మూడుకు చేరింది. ఇంతకు ముందు రెండు పాములూ సాయంత్రం వేళ చల్లబడినప్పుడు జనావాసాల్లోకి వచ్చాయని చెప్పారు. ఇందులో ఒకటి జన సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతంలోకి వచ్చిందని అన్నారు. మూడో కొండచిలువను కర్రలతో నియంత్రించినా అదుపుకాలేదని, దీంతో కర్రలతో దాడి చేయక తప్పలేదని యువకులు తెలిపారు.



కొండచిలువను చూపుతున్న యువకుడు

డీసీసీబీలో దాగుడుమూతలు

(మొదటిపేజీ తరువాయి)

లేఖ విషయాన్ని ఆయన వద్ద ప్రస్తావించిన ఇద్దరు ఎమ్మెల్యేలతోనూ ఇదే వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఆరోపణలుంటే మాత్రం చూద్దాం అని మంత్రి సూచించినట్లు సమాచారం.

అసలు ఏం జరిగింది...!

ఆయన పేర్కొన్న కారణాలు స్పష్టంగా ఉన్నా, గత కొంతకాలంగా కమిషనర్‌కు, డీసీసీబీ ఛైర్మన్ మధ్య ముసలం నడుస్తోందనేది స్పష్టమవుతోంది. డీసీసీబీలో పలు లావాదేవీలపై ఫిర్యాదులు, ఆర్థిక వ్యవహారాలపై ఆరోపణలు వస్తున్నాయి. దీనిపైనే విచారణ చేపట్టి నివేదిక అందించాలని కమిషనర్ ఆదేశించారు. ఇటీవల పలు సొసైటీలపై విచారణ జరిగింది. ఈ ఫిర్యాదులు స్థాయి లేని వాళ్లు, సంబంధం లేని వాళ్లు ఇచ్చారు కాబట్టి విచారణ అవసరం లేదని చట్టం చెబుతోందని ఛైర్మన్ వాదన. ఇలా సహకార వ్యవస్థలో ఓ ఉన్నతాధికారిని లక్ష్యంగా చేసుకుని జిల్లాస్థాయిలో కీలకమైన అధ్యక్షుడు రాజీనామా ప్రకటించడం చర్చనీయాంశమైంది. డీసీసీబీ పరిధిలో ఉద్యోగ నియామకాలు, డీసీఎంఎస్‌కు సినిమా వ్యాపారం కోసం రుణం ఇవ్వడం, రుణాల పంపిణీలో లోపాలు, ఇతర ఆరోపణలపై గత కొంతకాలంగా సహకార శాఖ కమిషనర్‌కు పలు ఫిర్యాదులు అందాయి. వీటిపై విచారణ చేయించేందుకు, సహకార వ్యవస్థలో బలీయమైన సెక్షన్-51 విచారణకు దస్త్రాలు సిద్ధమవుతున్నట్లు సమాచారం అందిన కారణంగానే ఇలా రాజీనామాలకు సిద్ధపడ్డారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. దీన్ని రాజకీయంగా ఎదుర్కొనేందుకే మంత్రికి లేఖ రాశారని వాదనలు వినిపిస్తున్నాయి. సహకార వ్యవస్థ అనేది జిల్లాలోని లక్షలాది మంది రైతులకు సంబంధించినది. ఇది కీలకమైన ఖరీఫ్ సీజన్. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రైతులు ఎరువులు, రుణాలకు సహకార సంఘాలు, డీసీసీబీని ఆశ్రయించే కీలక సమయం ఇదే. ఇప్పుడు ఈ ముసలం కారణంగా రైతుల్లో ఒకింత ఆందోళన వ్యక్తమవుతోంది.

విచారణలకు భయపడను

- ఈదర మోహన్

సహకార శాఖ కమిషనర్ వేధింపుల కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. దీని వల్ల రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగవు. చిన్న చిన్న ఆరోపణలు, ఫిర్యాదులు పట్టుకుని వ్యవస్థను నాశనం చేసేలా కొందరు ప్రయత్నిస్తున్నారు. ఆ అధికారి వ్యవహార శైలికి నిరసనగానే రాజీనామాలు చేశాం. అందుకే రాజీనామా లేఖను మంత్రికి పంపించాను. ఆయనే నిర్ణయం తీసుకుంటారు. ఎటువంటి విచారణలకు భయపడో, అపివేయించాలనో ప్రయత్నాలు కాదు. ఇందులో రాజకీయానికి సంబంధం లేదు.

నెక్ కోడిగ్రుడ్ల ధరలు

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥
నెక్ విజయవాడ ఆఫీసు.
ఫోన్: 0866-6582559

చికెన్ ధరలు



కోళ్ల ఫారం ధర
బ్రాయిలర్ (వెన్‌కాబ్) (కిలో 1కి రూ.లలో)
హైదరాబాద్-87, కర్నూలు-87, విజయవాడ-92, తూర్పు, పశ్చిమ గోదావరి-92, చిత్తూరు-96, నెల్లూరు - 96, విశాఖపట్నం - 85, గుంటూరు -92, ఒంగోలు - 94.

హెల్మెట్ ధరించకుంటే బండి జప్తు

(మొదటిపేజీ తరువాయి)

పరిగణిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పట్టుబడిన వారికి మూడు నుంచి పది రోజుల వరకూ జైలుశిక్షలు సైతం విధిస్తున్నారని గుర్తుచేశారు. జిల్లాలో ఆగస్టు నెలలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ 776 మంది పట్టుబడ్డారని.. వీరిలో 96 మందికి జైలుశిక్ష, జరిమానా విధించారన్నారు. 665 మందికి జరిమానాలు విధించినట్లు చెప్పారు. ఒకటో తేదీ నుంచి నిబంధనలు పాటించని వాహన చోదకుల లైసెన్సులు రద్దు చేస్తామని వివరించారు.

ఒంగోలుకు కొత్త బృహత్ ప్రణాళిక

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతున్నాయి. తాజాగా విలీనమైన 8 గ్రామాలను కూడా కలుపుతూ కొత్త మాస్టర్‌ప్లాన్ తయారీకి సన్నాహాలు చేస్తున్నారు. భవిష్యత్తు అవసరాలు, విస్తరణను దృష్టిలో పెట్టుకొని విలీన గ్రామాలకు రెండు కిలోమీటర్ల అవతలి ప్రాంతాన్ని కూడా మాస్టర్‌ప్లాన్‌లో కలపాలని నిర్ణయించారు. నగరం మొత్తం విస్తీర్ణం 122.38 చదరపు కిలోమీటర్లు ఉన్నట్లు గుర్తించారు. అదనంగా రెండు కిలోమీటర్లు కలపడం ద్వారా 184 చదరపు కిలోమీటర్లు వస్తుందని అంచనా వేశారు. మాస్టర్‌ప్లాన్‌లో వాణిజ్య ప్రాంతాలు, పార్కింగ్ ప్రాంతాలు, అనుసంధాన రహదారులు, చెరువులు, అప్రోచ్ రోడ్లు ఎక్కడెక్కడ అవసరవుతాయనేది ప్రతిపాదించారు. కొత్త ప్రణాళికపై అధికారులకు వివరించి వారి సలహాలు, సూచనలు నమోదు చేసుకున్నారు.

వచ్చే మే నెల నాటికి అమల్లోకి: కమిషనర్

కొత్త మాస్టర్ ప్లాన్ గురించి కమిషనర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ రాబోయే 20 సంవత్సరాలకు నగరాభివృద్ధి అవసరాలను అంచనా వేసి మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నారన్నారు. డిసెంబరు నెలాఖరుకల్లా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇచ్చి ప్రజల అభ్యంతరాలు స్వీకరించాక తుది ప్రకటన అనంతరం ప్రభుత్వ ఆమోదానికి పంపుతామన్నారు. వచ్చే ఏడాది మే నెలకల్లా కొత్త ప్లాన్ అమలులోకి వస్తుందన్నారు. దీనికి కౌన్సిల్ అనుమతి కూడా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఆర్‌వీ అసోసియేట్స్ ఉపాధ్యక్షులు రమేష్, మేనేజర్ శేఖర్‌గౌడ్, జి.పళని, టి.రజని, ఏసీపీ కె.వెంకటేశ్వర్లు, సహాయ కమిషనర్ బ్రహ్మయ్య, విద్యుత్తు శాఖ నుంచి డీఈ కట్టా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మాస్టర్‌ప్లాన్ రూపకల్పనపై ఆర్‌వీ అసోసియేట్స్ పవర్‌పాయింట్‌ను తిలకిస్తున్న అధికారులు

నేతల మాటున 'భూ'తాలు...!


(మొదటిపేజీ తరువాయి)

మార్పులు జరిగాయి. ఈ విషయాలను ఓ గ్రామ ఎంపీటీసీ సభ్యుడు స.హ.చట్టం ద్వారా బయటపెట్టారు. ఆధారాలతో సహా మీకోసంలో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణకు దిగిన అధికారులు సర్వంచి కోడలు, కుమారుడికి రెండుసార్లు నోటీసులు ఇచ్చారు. కానీ వారు విచారణకు హాజరు కాలేదు. రెవెన్యూ రికార్డులను మార్చిడి చేయడం, విచారణకు హాజరుకాకపోవడం వెనుక ఓ ప్రజాప్రతినిధి బంధువు ఉన్నట్లు తెలుస్తోంది.

ఇష్టారాజ్యంగా పేర్ల మార్పు...!

కరోళ్లపాడులోని 30.26 ఎకరాల భూమిపైనా కొంత కాలంగా వివాదం జరుగుతోంది. ఇది ఓ కుటుంబానికి చెందిన పెద్దల ద్వారా వారి వారసులకు అనువంశికంగా వచ్చింది. సంబంధిత రికార్డులు ఉన్నాయి. ఈ భూమిలో సాగుయోగ్యం లేక బీడుగా విడిచారు. దీనిపైనా ప్రజాప్రతినిధి కళ్లు పడ్డాయి. తనకు చెందిన వారి పేర్లపై రికార్డులు మార్చేశారు. వీటికి సంబంధించిన నివేదికల్లో స్పష్టంగా కొట్టివేతలు, పేర్లు మార్చేయడం కనిపిస్తోంది. ఈ విషయమై కోర్టుకు వెళ్లినా తహసీల్దారు సమక్షంలో తేల్చుకోవాలంటూ ఆదేశాలు ఇవ్వడంతో ఆమె విచారణ ప్రారంభించారు. ఈ విచారణకు కూడా ప్రస్తుతం పేర్లు ఉన్న వారు హాజరు కావడం లేదు. మూడుసార్లు నోటీసులు ఇచ్చినా పూర్వం నుంచీ పట్టాలు ఉన్న వారసులు తమ వద్ద ఉన్న ఆధారాలు చూపుతున్నారు. కానీ ప్రస్తుతం పేర్లు నమోదైన వారు మాత్రం విచారణకు కూడా హాజరుకావడం లేదు. ఈ విషయంలో పక్కా ఆధారాలు కూడా ఉన్నప్పటికీ తహసీల్దారు ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. దీని వెనుక కూడా నాయకులే ఉన్నారని సమాచారం.

వీటితో పాటు కరోళ్లపాడు గ్రామంలోని మరో మూడు సర్వే సంఖ్యల రికార్డుల్లో మార్పులు కనిపిస్తున్నాయి. ఒక వ్యక్తికి చెందిన భూమిని వారి అనుమతి లేకుండా ఇతరుల పేరిట రాసుకుని, అతను సర్పంచి బంధువులకు అమ్మినట్లుగా రికార్డుల్లో చూపారు. ఈ రికార్డుల్లో స్పష్టంగా కొట్టివేతలు, పేర్లు మార్పులు చేసినట్లు కనిపిస్తోంది. పశ్చిమ ప్రాంతంలోని కనిగిరి, యర్రగొండపాలెం, మార్కాపురం ప్రాంతాల్లో ఎక్కువగా ఇదే తరహాలో అక్రమాలు కొనసాగుతున్నాయి.



కొట్టివేతలతో ఉన్న రెవెన్యూ రికార్డులు...

విచారణ జరుగుతోంది

పామూరు మండలంలోని రెవెన్యూ రికార్డుల మార్పులు, కొట్టివేతలపై ఫిర్యాదులు అందాయి. విచారణ జరుగుతోంది. ఇప్పటికే రెండు నోటీసులు ఇచ్చాం. ఈ సర్పంచి తరపున వాళ్లెవరూ విచారణకు హాజరుకాలేదు. మరోసారి నోటీసులు ఇస్తాం, రాకుంటే తదుపరి చర్యలకు నివేదిస్తాం. తప్పు జరిగినట్లు నిర్ధారణ జరిగితే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం.

- మల్లికార్జునరావు, ఆర్డీవో, కందుకూరు

Junior Inter
STUDY PLAN
Zoology

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

ప్రతిభ

Tips to tap good score...

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II

- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.


V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium.*
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena

Send your feedback to
pratibhadesk@eenadu.net




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica*, *Plasmodium*, *Ascaris* and *Wuchereria.*
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. *Periplaneta americana* (Cockroach)

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

For Tenth, Intermediate Study material please visit...
www.eenadupratibha.net

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సుర‌క్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.

బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.

సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.

డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.

ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.

ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.

జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.

హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.

ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో

ప్రతిభ

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ



రచయిత

సీహెచ్. వెంకట్ రెడ్డి

అసిస్టెంట్ ప్రొఫెసర్

భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండు సార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాలు, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాలాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్టం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.

బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.

సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.

డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణగా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.

బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.

సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.

డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.

ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు

భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.

ii) దిగుమతుల సరళీకరణ.

iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.

ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.

ప్రమాదవశాత్తు కుంటలో పడి మహిళ మృతి

కుంచేపల్లి (పొదిలి గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి ఓ వివాహిత మృతి చెందిన సంఘటన పొదిలి మండలం కుంచేపల్లి పంచాయతీ దాసర్లపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు... గ్రామానికి చెందిన తాళ్లూరి అంజలి (23) గేదెలను తోలుకుని పొలానికి వెళ్లింది. మధ్యాహ్నం సమయంలో సమీపంలోని నీటి కుంటలోకి గేదెలు వెళ్లడంతో వాటిని అదుపు చేయబోయి.. ప్రమాదవశాత్తు కుంటలో జారి పడిపోయింది. ఆ సమీపంలోని వారు విషయం గమనించి... అక్కడకు చేరుకుని ఆమెను బయటకు తీసేసరికే ప్రాణాలు కోల్పోయింది. విషయం తెలుసుకున్న ఎస్సై సుబ్బారావు సిబ్బందితో కలసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. వీఆర్వో సురేష్ పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అంజలికి భర్త మరియదాసు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



అంజలి మృతదేహం

రోడ్డు వెడల్పునకు రూ.అయిదు కోట్లు విడుదల

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: ఒంగోలు నియోజకవర్గంలోని వెంగముక్కలపాలెం భగీరథ కెమికల్స్ వద్ద నుంచి టంగుటూరు మండలం కందులూరు వరకూ రెండు వరసల రహదారి అభివృద్ధికి ప్రభుత్వం రూ. అయిదు కోట్లు విడుదల చేసింది. ఆ మేరకు బుధవారం 314 జీవోను విడుదల చేసింది. వెంగముక్కలపాలెం నుంచి కందులూరుకు రద్దీ పెరగడంతో రహదారులు, భవనాల శాఖ మంత్రికి ప్రతిపాదనలు పంపారు. ఎండీఆర్ ప్లాను నుంచి నిధులను కేటాయించి రోడ్డు పనులకు అనుమతిచ్చారు. త్వరలోనే టెండర్లు పిలవనున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు **'వంకాయ బజ్జీ కూర',** మీచేతి వంట **'పెసల పులావ్',** **'మేథి క్యారెట్ ఫ్రై',** జస్ట్ ఎ మినిట్ **'బేసిన్ బర్ఫీ'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ. 2:30, రా. 9:30).
విహారి (మ.12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: **మిస్ 420** (అశ్విని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: **మార్నింగ్ షో: రాధా కల్యాణం** (రాధిక, చంద్రమోహన్), **మధ్యాహ్నం:** 1-00: **మాటినీ: పోకిరి రాజా** (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: **ఈవినింగ్ షో: ఖబడ్దార్** (సాయికుమార్, భావన), **రాత్రి:** 7-00: **ఫస్ట్ షో: బుద్ధిమంతుడు** (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను **రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...**

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – చిట్టి చెగోడీలు & పులిహోర, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – స్వీట్ పన్నీర్ బుర్జీ, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ)** – డైజెస్టివ్ డ్రింక్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - గన్ పౌడర్ & ఇడ్లీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – రామ్ లడ్డూ, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ప్రాన్స్ అండ్ బేబీకార్న్ కట్‌లెట్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్డ్ క్యూసైన్)** – లాంబ్ స్కీవర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - చికెన్ మిర్చి బజ్జీ, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – పెరటి రుచులు, **మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – కోల్హాపూరి పన్నీర్, **మ.2.30: చోటా షెఫ్** – చికెన్ చీజ్, **మ.5.15: స్నాక్స్** - పన్నీర్ చీజ్ తవ రోటీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాధం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా:, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

మా (maa) — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: **రాజా రాణి, మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: **అందరివాడు, సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని (GEMINI) — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ గోదావరి మొగుడు, మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: **వీడే, సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: **జేమ్స్‌బాండ్.**

కంది సాగులో మెలకువలు

కందిని రబీలో కూడా సాగు చేయవచ్చని అనంతపురం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్‌కుమార్ తెలిపారు. పత్తి, మిరప, పొగాకుతో పాటు ప్రత్యామ్నాయ పంటలైన పెసర, మినుము, సోయాచిక్కుడు, వేరుసెనగ వంటి పంటల్లో మిశ్రమ పంటగా సాగు చేయవచ్చు. రబీలో సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో ఏక పంటగా లేదా సహ పంటగా విత్తుకోవచ్చు. రబీలో చీడపీడల బెడద తక్కువ. 5-6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. చౌడునేలలు, నీటి ముంపునకు గురయ్యే నేలలు పనికిరావు.

ఎరువులు: చివరి దుక్కిలో ఎకరాకు 2 టన్నుల పశువుల ఎరువు వేయాలి. ఖరీఫ్‌లో 8 కిలోలు, రబీలో 16 కిలోల చొప్పున నత్రజనిని అందించాలి. ఈ రెండు కాలాల్లోను 20 కిలోల చొప్పున భాస్వరం వేసుకోవాలి. అంతరపంటగా విత్తినప్పుడు, ఆయా పైరును బట్టి వేసే ఎరువు మోతాదు మారుతుంది. ప్రధాన పైరుకు అంతర పంటకు వేరువేరుగా ఎరువులు వేయాలి.

నీటి యాజమాన్యం: ఈశాన్య రుతుపవనాల ప్రభావం లేని ప్రాంతాల్లో రబీ కందికి 2 తేలికపాటి తడులు ఇవ్వాలి. ఈ తడులు మొగ్గ రాబోయే ముందు ఒకసారి, కాయదశలో మరోసారి ఇవ్వాలి.

కలుపు నివారణ: పెండిమిథాలిన్(30 శాతం) ఎకరాకు 1.0-1.5 లీటర్లు లేక అలాక్లోర్(50 శాతం) ఎకరాకు లీటరు చొప్పున విత్తిన వెంటనే గాని మరుసటి రోజు కాని పిచికారి చేయాలి. విత్తిన 30, 60 రోజులప్పుడు గుంటకతో గాని, గొర్రుతో కాని అంతరకృషి చేయాలి.



ఆకుచుట్టు పురుగు ఆశించిన మొక్క

సస్యరక్షణ: కంది పెరిగే దశలో ఆకుచుట్టు పురుగు ఆశిస్తుంది. ఆకులను, పూతను చుట్టగా చుట్టుకుని లోపల ఉండి గీరి తింటాయి. దీని ఉధృతి ఎక్కువగా ఉంటే, 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్‌ఫాస్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

కాయతొలుచు పురుగు: ఈ పురుగు పూత, పిందె దశల్లో కాయలకు రంధ్రాలు చేసి గింజలను తింటూ ఒక కాయ నుంచి మరో కాయను ఆశిస్తుంది. దీని నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు తప్పక పాటించాలి.

మరుకా మచ్చల పురుగు: దీని నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి మందులను మార్చుతూ వారానికొకసారి పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు పూర్తిగా కాని మొక్కలో కొంతభాగం గాని ఎండిపోతాయి. ఎండిన మొక్కలను పీకి కాండం మొదలు భాగం చీల్చి పరిశీలిస్తే గోధుమ వర్ణపు చారలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు ఎలాంటి మందులు లేనందున, పొగాకు లేదా జొన్నతో పంట మార్పిడి చేసుకోవాలి.

వెర్రితెగులు: ఈ తెగులు నల్లి ద్వారా వ్యాపిస్తుంది. నల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకపు పొడి కలిపి వారినికొకసారి చొప్పున రెండు దఫాలుగా పిచికారి చేయాలి.

మాక్రోఫోమినా తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు ఎండిపోతాయి. ఈ పంటను ఎక్కువ కాలం ఒకే పొలంలో వేయకుండా పంటమార్పిడి చేయాలి.

– న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం)

వరిలో జింకు లోపం

వివిధ ప్రాంతాల్లో సాగుచేస్తున్న పైర్లలో ప్రస్తుతం జింకు ధాతు లోపం కనపడుతోంది. రాష్ట్రంలో దాదాపు 65-70 శాతం నేలల్లో జింకులోపం ఉన్నట్లు మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు తెలిపారు. నల్లరేగడి నేలలు, క్షారభూములు, సున్నం అధికంగా ఉన్ననేలలు, మురుగునీరు నిల్వఉండే భూములు, వరుసగా వరిపంట సాగుచేసే నేలల్లో జింకు లోపాలు ఉంటాయన్నారు. ఈ లోపాన్ని సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

లక్షణాలు: జింకులోపం ఉన్న వరిలో పైనుంచి 3 లేదా 4 ఆకులో స్పష్టంగా కనిపిస్తుంది. మధ్యఈనె ఆకుపచ్చ రంగును కోల్పోయి పసుపు వర్ణంగా మారి ఆకు చివర్లు మామూలు ఆకుపచ్చ రంగులోనే ఉంటాయి. ఒకోసారి ఈ లక్షణాలు నాటిన 2-4 వారాల మధ్య కనిపిస్తాయి. ఆకు చివర్లలో మధ్య ఈనెకు ఇరుపక్కల తుప్పు లేక ముదురు ఇటుక రంగులాంటి చిన్న మచ్చలు కనిపించవచ్చు. ఈ మచ్చలన్నీ కలిసిపోయి ఆకంతా వ్యాపించవచ్చు. ఈ లక్షణం దుబ్బుల మొదళ్లలోని ముదురు ఆకులమీద సాధారణంగా కనిపిస్తుంది. మురుగునీరు పారుదల లేని భూముల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. జింకులోపం ఉన్న ఆకులు చిన్నవిగా, నూలు కండెల ఆకారం కలిగి పెళుసుగా ఉండి, వంచగానే శబ్దంచేస్తూ విరిగిపోతాయి.

నివారణ: ప్రతి మూడు పైర్లకు ఎకరానికి 20 కిలోల జింకు సల్ఫేటును నాటేముందు వేసి జింకులోపాన్ని నివారించవచ్చు. చవుడు భూముల్లో ఎకరానికి 40 కిలోల జింకు సల్ఫేటు వేయాలి. జింకు లోపం పైరుమీద గమనించగానే 2 గ్రా. జింకు సల్ఫేట్‌ను లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు, మూడుసార్లు పిచికారీ చేయాలి.

– న్యూస్‌టుడే, గొడుగుపేట

పేరు సంచారం... ఇదేం గ్రహచారం?



స్టార్ట్ కాకపోవడంతో నాగులుప్పలపాడులో స్థానికులే వాహనాన్ని నెడుతున్న దృశ్యం

గ్రామీణ ప్రాంత ప్రజలకు సత్వర వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం ప్రైవేటు ఏజెన్సీ ద్వారా నిర్వహిస్తున్న చంద్రన్న సంచార వాహనాలకు జిల్లాలో సుస్తీ చేసింది. గతంలో 104 పేరుతో అందించిన సేవలను- ఏడాదిన్నరగా పిరమాల్ స్వాస్థ్య అనే సంస్థ ద్వారా చందన్న వాహన సేవలుగా కొనసాగిస్తున్నారు. ఇంత వరకూ బాగానే ఉన్నా.. జిల్లాలోని వాహనాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ప్రజలకు అందుతున్న సేవలు మొక్కుబడిగా మారాయి. వాహనాల నిర్వహణ అధ్వానంగా మారింది. మొత్తం 20 వాహనాలు ఉండగా- మూడింటికి రెగ్యులర్ వైద్యులు లేరు. బఫర్‌లో ఉన్న వైద్యులే అడపాదడపా విధులకు వెళ్లి వస్తున్నారు. ఇక ప్రజలకు వైద్య పరీక్షలు చేయించడానికి నియమితులైన ఆశా కార్యకర్తలకు ఏజెన్సీ నిర్వాహకులు పైసా కూడా పారితోషికం చెల్లించకపోవడంతో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి వాహనం వచ్చినట్లు సమాచారం అందించే వారే కరవయ్యారు. మొత్తంగా వైద్యసేవలు పేదల దరిచేరక ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.

చంద్రన్న సంచార వైద్యానికి సుస్తీ

వైద్య పరికరాలు ఉన్నా.. ఉపయోగించరు

పారితోషికం రాక విధులకు ఆశాల గైర్హాజరు

నిర్వహణ ఏజెన్సీ బాధ్యతారాహిత్యం



ఒంగోలు నగరం, న్యూస్‌టుడే

జిల్లాలో మొత్తం 2450 మంది ఆశా కార్యకర్తలు గతంలో 104 వాహనాలకు సేవలందించారు. ప్రభుత్వ నిర్వహణలో ఉన్నప్పుడు వాహనం ఏ గ్రామానికి వెళితే.. ఆరోజు అక్కడ సేవలందించిన ఇద్దరు ఆశా కార్యకర్తలకు రూ.వంద చొప్పున పారితోషకం అందించేవారు. ప్రైవేటు ఏజెన్సీ కూడా అదే విధంగా చెల్లించేలా ఒప్పందం ఉన్నా.. ఇంత వరకూ ఆ ఊసే లేదు. దాంతో కొన్ని చోట్ల ఆశా కార్యకర్తలు విధులు నిర్వహించకుండా వాహన సేవలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల యర్రగొండపాలెం, దోర్నాలకు వాహనాలు వెళ్లగా, ఆశాలు విధులకు దూరంగా ఉన్నారు. ఇప్పటి వరకూ మొత్తం ఆశా కార్యకర్తలకు రూ.35 లక్షలు చెల్లించాల్సి ఉంది. దానిపై నిర్వాహకులను ప్రశ్నించినా సమాధానం చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒక ఆశా కార్యకర్త సేవలందిస్తున్నారు. వైద్యశాఖకు సంబంధించి గర్భిణులను ఆసుపత్రి డెలివరీ కోసం తీసుకువెళితే.. వీరికి రూ.300 చెల్లిస్తున్నారు. చంద్రన్న వాహనాల్లో ఆశా కార్యకర్తలకు కేటాయించిన నిధులు ఏమవుతున్నాయనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.



పని వేళల్లో సైతం కార్యాలయం మూత

చంద్రన్న సంచార వాహనాల్లో సేవలందిస్తున్న ఆశాలకు పారితోషికంపై డీఎంహెచ్‌వో డాక్టర్ యాస్మిన్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా- పారితోషకం ఎవరు చెల్లించాలనే అంశంపై డైరెక్టరేట్‌కు లేఖ రాస్తామని అన్నారు. ఏజెన్సీ తరపున జిల్లాలో డీఎంగా పని చేస్తున్న వెంకటరెడ్డిని వివరణ కోరగా- ఆశాల హాజరు తీసుకుని సంస్థకు పంపుతున్నామని, పారితోషకం విషయమై స్పష్టత రాలేదన్నారు.

మరమ్మతులు పట్టవు.. పరికరాలు వినియోగించరు

మొత్తం 20 వాహనాల్లో ఏడింటికి సెల్ఫ్ మోటార్లు పని చేయడం లేదని సమాచారం. కొందరు డ్రైవర్లు చేతివాటం ప్రదర్శిస్తూ.. డీజిల్ అమ్ముకుంటూ నాసిరకం ఆయిల్ నింపడం వల్లే మరమ్మతులు వస్తున్నాయని వాహనాల్లో పని చేసే సిబ్బందే చెబుతున్నారు. మొత్తంగా వాహనాల నిర్వహణ సరిగా లేక గ్రామాల్లో రోగులే నెట్టాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇటీవల నాగులుప్పలపాడుకు వెళ్లిన వాహనం స్టార్ట్ కాకపోవడంతో రోగులకు పని పెట్టారు. వాహనాల నిర్వహణకు ప్రభుత్వం రోజుకు రూ. పదివేలు చెల్లిస్తుంది. వాహనాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆదేశాలు ఉన్నాయి. పైగా పేరుకు వైద్య పరికరాలు ఉంచడమే తప్ప.. వాటిని వినియోగించడం లేదు. దర్శిలో వాహనం చెడిపోతే.. సిబ్బంది ఆటోలో వెళ్లి వైద్య సేవలు అందించిన సంఘటనలు ఉన్నాయి. చిన్న పిల్లలకు కంటి పరీక్షలు తెప్పించిన మిషన్‌ను వినియోగించిన దాఖలాలు లేవు. ఈసీజీ యంత్రం ఉన్నా సక్రమంగా వినియోగించడం లేదు. యంత్రం చెడిపోతే మీరే బాధ్యత వహించాలని హెచ్చరికలు చేయడంతో సిబ్బంది.. ఆ పరీక్షల జోలికి వెళ్లడం లేదు. జిల్లాలో లెక్కకు 976 గ్రామాల్లో 45 వేల మంది ప్రజలకు సేవలందిస్తున్నట్లు లెక్కలు చూపుతున్నా ఆశించిన లక్ష్యం మాత్రం వాస్తవంలో నెరవేరడం లేదు. కొండపి, దర్శి వాహనాలకు రెగ్యులర్ వైద్యులను ఇంత వరకూ నియమించలేదు. ఒంగోలు నగరంలోని పాత రిమ్స్‌లో ఉన్న కార్యాలయంలో ఎవరూ అందుబాటులో ఉండకపోవడంతో.. ఏదైనా సమస్యలు చెప్పుకొనే అవకాశం కూడా ఉండటం లేదు.

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి

నేర సమీక్షలో ఎస్పీ సత్యఏసుబాబు





సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సత్య ఏసుబాబు, చిత్రంలో ఉపరవాణా కమిషనర్ సుబ్బారావు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ భూసారపు సత్యఏసుబాబు సూచించారు. ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం జరిగిన నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో జిల్లాలో ప్రమాదాలు పెరిగాయన్నారు. ఈతముక్కల- సూరారెడ్డిపాలెం రహదారిలో ఇటీవల రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని నలుగురు మృతి చెందిన విషయాన్ని ప్రస్తావించారు. నిబంధనలు అమలు చేయడంలో పోలీసు అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై సమీక్షించారు. ఆయా కేసుల దర్యాప్తులో ఎదురవుతున్న లోటుపాట్లను ఎప్పటికప్పుడు సవరించుకుని ముందుకు సాగాలని ఉద్బోధించారు. హత్యలు, అత్యాచారాలు, వరకట్నం వేధింపుల కేసులు, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల వివరాలను తెలుసుకున్నారు. ఆయా కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. ఉపరవాణా కమిషనర్ సి.హెచ్.వి.కె.సుబ్బారావు మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని, పోలీసు, రవాణా శాఖలు సంయుక్తంగా పనిచేస్తేనే రహదారి భద్రత సాధ్యమవుతుందన్నారు. జాతీయ రహదారుల వెంట వాహనాలు ఆపకుండా నిరోధించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విరివిగా నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. విద్యార్థులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి రహదారి భద్రతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ(ఏఆర్) టి.శివారెడ్డి, మార్కాపురం ఓఎస్డీ కె.లావణ్యలక్ష్మి, ఒంగోలు, చీరాల, కందుకూరు, మార్కాపురం డీఎస్పీలు గుంటుపల్లి శ్రీనివాసరావు, ప్రేమ్‌కాజల్, కె.ప్రకాశరావు, రామాంజనేయులు, డీసీఆర్‌బీ డీఎస్పీ బి.మరియదాసు, ఎస్‌బీ డీఎస్పీ యు.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ నాగలక్ష్మి

పునరావాస పనులు వేగవంతం

జేసీ నాగలక్ష్మి

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలోని ముంపు గ్రామాల కాలనీల్లో మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని జేసీ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. బుధవారం జేసీ తన ఛాంబర్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఘడియపూడి, ఎర్రబాలెం, మణికేశ్వరం, అనమనమూరు, చిన్నమల్లవరం, బూరేపల్లి, తమ్మవరం, ధేనువకొండ, గార్లపాడు, తిమ్మారెడ్డిపాలెం, కొటికలపూడిలోని 25 కాలనీల్లో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల పరిధిలోని నిర్వాసితుల సమస్యలను పరిష్కరించే విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనులు వేగవంతం చేయాలన్నారు. పునరావాస కాలనీల్లో రహదారులు, మురుగు నీటి పారుదల నిర్మాణాలను త్వరితంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, పునరావాస కాలనీల్లోని పంచాయతీలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రహరీల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. టెండర్లు పిలిచిన పనులను చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వాసితుల అభ్యర్థన మేరకు కాలనీల్లో శ్మశాన సమస్యలను పరిష్కరించాలన్నారు. కాలనీల్లో గ్రామసభ ఏర్పాటు చేసి.. వారికి అవసరమైన జాబ్‌కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పునరావాస కాలనీల్లో తాగునీటిని అందించేందుకు గ్రామీణ నీటి సరఫరా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను వేగవంతం చేయాలని అన్నారు. సమావేశంలో ఎస్‌డీసీ ఉదయ భాస్కర్, భూసేకరణ ప్రత్యేక కలెక్టర్ దాసరి సుదర్శనం, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మర్ధన్‌ఆలీ, అధికారులు పాల్గొన్నారు.

ఒకటి నుంచి డిజిటల్ తరగతుల నిర్వహణపై శిక్షణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని 79 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణపై సెప్టెంబరు ఒకటో తేదీ శిక్షణ ఇవ్వనున్నారు. స్థానిక సర్వశిక్షా అభియాన్ సమావేశ మందిరంలో ఉదయం పది గంటలకు జరిగే శిక్షణకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కంప్యూటర్‌పై అవగాహన ఉన్న ఒక ఉపాధ్యాయుడిని ఆహ్వానించారు. రాష్ట్ర స్థాయి రిసోర్స్‌పర్సన్ హాజరై డిజిటల్ తరగతుల నిర్వహణ, ఇంటర్నెట్ అనుసంధానం గురించి శిక్షణ ఇస్తారు.

ఇద్దరు ఎంపీడీవోలకు పోస్టింగ్‌లు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని దర్శి, చినగంజాం ఎంపీడీవోలకు పోస్టింగ్ ఇచ్చారు. కర్నూలు జిల్లాలో ఈవోఆర్డీగా పని చేస్తూ ఇటీవల పదోన్నతి పొందిన సి.శివమల్లేశ్వరప్పను చినగంజాం ఎంపీడీవోగా నియమించారు. దర్శి ఎంపీడీవో ఆంజనేయశాస్త్రి గురువారం ఉద్యోగ విరమణ పొందనుండగా- ఆయన స్థానంలో కురిచేడు ఎంపీడీవో బి.శ్రీనివాసరావుకు దర్శి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు జడ్పీ సీఈవో సాయికుమారి తెలిపారు.

పీఎంఏవై కింద 900 పక్కా గృహాల మంజూరు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఒంగోలు నగరానికి 900 పక్కా గృహాలు మంజూరైనట్లు గృహనిర్మాణశాఖ డీఈ నాగేశ్వరరావు తెలిపారు. యూనిట్టు వ్యయం రూ.3.50 లక్షలు కాగా, అందులో రూ.2.50 లక్షలు రాయితీ ఉంటుంది. మరో రూ.75 వేలు బ్యాంకు రుణం, రూ.25 వేలు లబ్ధిదారుడి వాటా ఉంటుందని ఆయన చెప్పారు.

తరగతి... పనులకేమిటీ దుర్గతి!



నిలిచిన డిగ్రీ కళాశాల భవన నిర్మాణం

అర్ధంతరంగా నిలిచిన రూ.9 కోట్ల కళాశాల నిర్మాణం
ఒకే భవనంలో డిగ్రీ, జూనియర్ కాలేజీల నిర్వహణ
నేలపై కూర్చొని చదువుకోలేక విద్యార్థుల అవస్థలు

ఆగస్టు 3 ఇది మా కళాశాల భవనం... మీరు వేరే తరగతి గదులు చూసుకోండి... మీ వల్ల మాకు పాఠాలు పూర్తిగా జరగడం లేదు... అంటూ యర్రగొండపాలెం జూనియర్ కళాశాల విద్యార్థులు అదే భవనంలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులతో వాగ్వాదానికి దిగి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. డిగ్రీ విద్యార్థులు సైతం తమ కళాశాల భవనం పూర్తిచేయాలని వారు సైతం ధర్నా చేశారు.

ఆగస్టు 30 భవన నిర్మాణం పూర్తిచేయకపోవడంతో జూనియర్ కళాశాలలో అరకొర గదుల్లో ఇరుక్కొని పాఠాలు నేర్చుకోవాల్సి వస్తోందని వెంటనే భవన నిర్మాణం పూర్తిచేయాలని యర్రగొండపాలెం డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోనే యర్రగొండపాలెం బాగా వెనుకబడిన ప్రాంతం. దీంతో విద్యార్థులు కనీసం ఇంటర్, డిగ్రీ చదివేందుకు సైతం సమీప పట్టణాలైన మార్కాపురం, వినుకొండ తదితర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటుంటారు. ఈ పరిస్థితిని మార్చడం కోసం యర్రగొండపాలెం పట్టణంలోనే రూ.9 కోట్లతో ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల నిర్మించేందుకు 2008లో అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కాని ఇప్పటికీ భవన నిర్మాణం పూర్తికాక డిగ్రీ విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. తరగతుల గదుల కోసం పక్కనే ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే అరకొర వసతుల మధ్యనే చదువులు కొనసాగిస్తున్నారు. అదే భవనంలో ఉదయం ఇంటర్ విద్యార్థులకు, మధ్యాహ్నం డిగ్రీ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో పూర్తిస్థాయిలో సిలబస్ పూర్తికాక, తరగతుల నిర్వహణకు సమయం సరిపోక రెండు కళాశాలల విద్యార్థులు తరచూ ఒకరిపై ఒకరు ఘర్షణకు దిగుతున్నారు.



గదులు చాలక వరండాలో కింద కూర్చొని పాఠాలు వింటున్న విద్యార్థులు

7 కళాశాలలకు అనుమతి...

2008లో అప్పటి కాంగ్రెసు ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 7 మోడల్ డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయగా అందులో యర్రగొండపాలెంలో ఒకటి ఏర్పాటు చేశారు. ఈ కళాశాలకు కేంద్ర ప్రభుత్వం రూసా పథకం కింద భవన నిర్మాణానికి రూ.9 కోట్ల నిధులు మంజూరు చేసింది. దీనికి స్థానిక వినుకొండ రోడ్డులో 9 ఎకరాలు స్థలం కేటాయించారు. వివిధ కారణాల వల్ల తీవ్ర ఆలస్యమై 2015లో దీనికి ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే డేవిడ్‌రాజు శంకుస్థాపన చేశారు. అయితే మంజూరైన నిధుల్లో రూ.5 కోట్లు మాత్రమే విడుదల చేయడంతో గుత్తేదారు భవనం సగం నిర్మించి వదిలేశారు. నిర్మాణం పూర్తికాక డిగ్రీ విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు.

ఉదయం ఇంటర్... మధ్యాహ్నం డిగ్రీ...

2008లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలకు భవనం లేకపోవడంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే మధ్యాహ్నం నిర్వహిస్తున్నారు. ఉదయం జూనియర్ కళాశాల నడుపుతున్నారు. అయితే ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి జూనియర్ కళాశాలను ఉదయం, మధ్యాహ్నం కూడా నిర్వహిస్తుండడంతో డిగ్రీ విద్యార్థులకు గదుల కొరత ఏర్పడింది. దీంతో రెండు కళాశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు ఈ నెల 3న వాగ్వాదానికి దిగి రోడ్డుపై పోటాపోటీగా నిరసనలు వ్యక్తంచేశారు. దీంతో ఎమ్మెల్యే డేవిడ్‌రాజు వారితో మాట్లాడి రాజీ కుదిర్చారు.

చెట్ల కిందనే తరగతులు...

డిగ్రీ విద్యార్థులకు గదులు లేకపోవడంతో వరండాలో, ప్రాంగణంలోని చెట్లకింద నేలపై కూర్చొని చదువులు కొనసాగిస్తున్నారు. దీంతో ఎండకు, వానకు వారు అవస్థలు పడుతున్నారు. కళాశాలకు తగినంత మంది నాన్‌టీచింగ్ స్టాఫ్ లేకపోవడం, విద్యార్థులకు ప్రయోగశాలలు లేకపోవడంతో తదితర కారణాలతో 350 మంది ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 180కి పడిపోయింది.



రెండు కళాశాలలు నిర్వహిస్తున్న భవనం ఇదే...

నేలపై కూర్చోలేకపోతున్నాం



కేవలం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 5 గంటల వరకు కళాశాల నిర్వహిస్తుండటంతో సిలబస్ పూర్తికావడం లేదు. దీనికితోడు వరండాలో, చెట్ల కింద నేలపై కూర్చొని చదువుకోలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. త్వరగా భవనాన్ని నిర్మించి వసతులు ఏర్పాటు చేయాలి. – శ్రీలక్ష్మి, బి.కాం విద్యార్థిని

ఘర్షణలు జరుగుతున్నాయి



షిఫ్టు పద్ధతిలో డిగ్రీ, జూనియర్ కళాశాలలను నిర్వహిస్తుండటంతో విద్యార్థుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో చదువులకు ఆటంకం ఏర్పడుతోంది. ఈ మధ్య ఇవి మరింత పెరిగాయి. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.– ఎస్కే మగ్బుల్ బి.ఎ విద్యార్థి

కళాశాల నిర్వహణ ఇబ్బందిగా ఉంది

2008లో షిఫ్టు పద్ధతిలో రెండు కళాశాలలను నిర్వహించాలని అప్పటి కమిషనర్ జీవో జారీ చేశారు. కాని నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అడ్డుపడుతున్నారు. దీంతో కళాశాలను సక్రమంగా నిర్వహించలేకపోతున్నాం. భవన నిర్మాణం పూర్తికి ప్రభుత్వం నిధులు సక్రమంగా విడుదల చేయకపోవడంతోనే ఈ సమస్య ఏర్పడింది. సమస్యలను ఉన్నతాధికారులకు వివరించాం. – నరసింహులు, డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్

లోకాయుక్త కేసుపై వెళ్లిన కలెక్టర్

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: ఉప లోకాయుక్తలో కేసు విషయమై కలెక్టర్ వినయ్‌చంద్ హైదరాబాద్ వెళ్లారు. గురువారం ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా జేసీ నాగలక్ష్మి వ్యవహరిస్తారు.

సరాసరి వర్షపాతం 3 మిమీ నమోదు

ఒంగోలు అర్బన్: జిల్లాలో సరాసరి వర్షపాతం 3 మి.మీ. నమోదైంది. బుధవారం జిల్లా వ్యాప్తంగా వేడి వాతావరణం నెలకొంది. కంభం 16 మిమీ, యద్దనపూడి 15, తర్లుపాడు 14.4, బల్లికురవ 14.2, మార్టూరు 14.2, పుల్లలచెరువు 10.4, దొనకొండ 10, సంతమాగులూరు 9.2, కురిచేడు 6.4, పొన్నలూరు 6.2, ఒంగోలు 4.8, దోర్నాల 4.6, నాగులుప్పలపాడు 4.2, వి.వి.పాలెం 4.2, పెద్దారవీడు 4.2, కొండపి 3.8, బేస్తవారిపేట 3.2, ముండ్లమూరు 2.6, హనుమంతునిపాడు 2.4, అద్దంకి 2.2, మద్రిపూడి 1.8, దర్శి 1.8, త్రిపురాంతకం 1.8, వేటపాలెం 1.2, కొమరోలు 0.6 మి.మీ. నమోదైంది.



నెమలిత నేత్రాల తన్మయత్వం

నవరాత్రుల్లో భాగంగా కొలువుదీర్చిన గణపతులకు జిల్లా వ్యాప్తంగా విశేష పూజలు జరుగుతున్నాయి. భక్తులు తమ ఇష్ట దైవానికి ఫల, పత్ర, పుష్పాలను సమర్పించి.. విభిన్న రీతుల్లో అలంకరించి.. దర్శించుకుని తన్మయత్వం పొందుతున్నారు. ఆ క్రమంలోనే ఒంగోలు బంగారపు కొట్ల వద్ద ఏర్పాటు చేసిన పర్యావరణ గణపతికి నిర్వాహకులు బుధవారం నెమలి ఈకలతో ఇలా అలంకరణ చేశారు. ఆపై పందిరికి విభిన్న రంగుల లైట్లను అమర్చారు. దాంతో నెమలి వినూత్నంగా మెరిసిపోతూ స్వామికి సరికొత్త శోభను తీసుకువచ్చాయి. సందర్శకులను ఆకట్టుకుంది. – న్యూస్‌టుడే, ఒంగోలు సాంస్కృతిక విభాగం



జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనృసింహస్వామి దేవాలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు జరగనున్నాయి. మూల నక్షత్రం, దశమి పూర్తి తిథి. ఉదయం ఆరు గంటలకు అభిషేకం, మధ్యాహ్నం, 1.00 నుంచి 1.30 గంటల వరకు పంచహారతులు, 1.30 నుంచి 2.00 వరకు స్వల్ప విరామం ఉంటుంది. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ఆలయశుద్ధికి దర్శనాలు నిలిపివేస్తారు. రాత్రి 7.00 నుంచి 7.45 గంటలకు ప్రదోష కాలార్చన అనంతరం ఆలయ తలుపులు మూసివేస్తారు. నిత్యాన్నదాన పథకం ద్వారా 50 మంది భక్తులకు అన్నదానం చేస్తారని వేదపండితులు వంగల హరిశంకరావధాని తెలిపారు. షిర్డీ సాయిబాబా మందిరంలో అన్నదానం చేస్తారు.

– న్యూస్‌టుడే, శింగరకొండ (అద్దంకి)